ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

ఆదివారం 25-10-2026 పేజీలు : 16





## మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో అధ్వాన్న పరిస్థితులు..

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



5 పేజీలో...

## ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా

# చర్యలు తీసుకోవాలి

ఐసీజేఎస్ పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలి

మల్టీ జోన్--1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలు

5 పేజీలో...



## ఆదిలాబాద్ రిమ్స్‌లో మళ్లీ విషాదం

- బాలింతతో పాటు ఇద్దరు కవల శిశువుల మృతి
- బాలింతతో పాటు ఇద్దరు శిశువులు మృతి...
- దళిత జాక్ ప్రెసిడెంట్ కాంబ్లె ప్రజ్ఞశీల్

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో వరుసగా చోటుచేసుకుంటున్న మరణాల ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని,నెల రోజుల క్రితం పసిపిల్లల మృతి ఘటన ప్రజలను కలచివేయగా, ఆ ఘటన మరువకముందే బాలింతతో పాటు ఇద్దరు కవల శిశువులు మృతి చెందిన ఘటన వెలుగులోకి రావడం హృదయవిదారకంమని అన్నారు .

7 పేజీలో...

## ఆదిలాబాద్ పట్టణం లోని వడ్డెర బస్తీలో భారీగా

# దేశీదారు పట్టివేత

8 పేజీలో...

- ఇద్దరిపై కేసులు, కారు సీజ్

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణంలోని వడ్డెర బస్తీలో ప్రొహిబిషన్ �d ఎక్సైజ్ పోలీసులు భారీగా అక్రమ దేశీ మద్యాన్ని పట్టుకున్నారు. మహారాష్ట్ర నుండి మద్యం తీసుకొచ్చి నిల్వ ఉంచారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని ఆదిలాబాద్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు.



## ప్రజా సమస్యలు గాలికి

## మండల సమావేశం మొక్కుబడిగా!

- గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు.. పరిష్కారానికి నిధుల కొరత
- సమావేశానికి హాజరుకాని విద్యుత్ ఏఈపై సర్పంచుల ఆగ్రహం

7 పేజీలో...

## గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో

## రైతుపై ఎస్సై దాడి

3 పేజీలో...

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ
- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

8 పేజీలో...

## చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులుగా జె. రంజిత్ బాధ్యతల స్వీకరణ

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులుగా జె. రంజిత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

ఇప్పటివరకు చేనేత, జౌళి శాఖ కమిషనర్ కార్యాలయంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన జె. రంజిత్‌కు మహబూబ్‌నగర్ జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులుగా పదోన్నతి కల్పిస్తూ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల మేరకు ఆయన శుక్రవారం జిల్లా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

జిల్లాలో చేనేత కార్మికులు, జౌళి రంగానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడం, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవడం, చేనేత రంగ అభివృద్ధికి కృషి చేయడం తన ప్రాధాన్యతలుగా ఉంటాయని జె. రంజిత్ తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన శనివారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా చేనేత, జౌళి శాఖకు



సంబంధించిన పరిపాలనా అంశాలు, శాఖా కార్యక్రమాల అమలు తదితర విషయాలపై కలెక్టర్‌కు వివరించారు.

# గిరిజన రైతుల కడుపు కొట్టే మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ జీవోలను తక్షణమే రద్దు చేయాలి!

**-మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల దృష్టికి తీసుకెళ్లి గిరిజనులకు అండగా ఉంటాం: మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ?రైతులతో కలిసి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరిక**

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 24(విజన్ ఆంధ్ర ) :?మహబూబాబాద్‌లో మాజీ మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించిన గార్ల మండల బాధిత రైతులు, వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు

గిరిజన రైతుల నోళ్లు కొడుతూ, వారిని నిరాశ్రయులను చేసే మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇందుకు సంబంధించిన జీవోలను రద్దు చేయాలని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

?శనివారం ఉదయం 11 గంటలకు మహబూబాబాద్‌లోని ఆమె స్వగృహంలో గార్ల మండల మున్నేరుపాలెం లింక్ కెనాల్ బాధిత



గిరిజన రైతులు, వివిధ పార్టీల, ప్రజాసంఘాల ప్రతినిధులు సత్యవతి రాథోడ్ ను కలిసి తమ సమస్యలను విన్నవిస్తూ వినతిపత్రం అందజేశారు.

?ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగబద్ధంగా గిరిజనులకు ఉన్న హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం భూసేకరణకు దిగడం దుర్మార్గమన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి ఎలాంటి నీటి ప్రయోజనం లేకపోగా, కేవలం మైదాన ప్రాంతాలకు నీటిని తరలించేందుకు 600 ఎకరాలకు పైగా సారవంతమైన గిరిజనుల సాగుభూములను నాశనం చేయడం దారుణమని మండిపడ్డారు. పేద గిరిజన రైతులకు ఉన్న ఒక ఎకరం లేదా అంతకంటే తక్కువ భూములను గుంజుకుని వారిని రోడ్డున పడేసే కుట్రను సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గిరిజనులకు జరుగుతున్న ఈ తీవ్ర అన్యాయాన్ని దీ=ా పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్ మరియు హరీష్ రావు ల దృష్టికి తీసుకెళ్తానని ఆమె తెలిపారు. బాధిత రైతులకు అండగా నిలబడి దీ=ా పార్టీ తరఫున ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతాం. +.ా.వీం.చీ. 98 మరియు +.ా.వీం.చీ. 07లను తక్షణమే రద్దు చేయాలనీ, మున్నేరు (ముల్కనూర్ వద్ద) రిజర్వాయర్ ను నిర్మించి 50 ఏళ్ల క్రితం గిరిజనులకు కేటాయించిన ముల్కనూర్ వద్ద మున్నేరు రిజర్వాయర్ (+.ా.వీం.చీ. 1076/2009) నిర్మాణాన్ని ప్రారంభించి 45,000 ఎకరాలకు సాగునీరు అందించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

?ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయర్ విశ్వ జంపాల, దీ=ా మాజీ ీూజ శీలంశెట్టి రమేష్, ఎజీూ రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీ తారక రామారావు, బాదావత్ చంటి, మూడ్ హరి, బానోత్ హనుమంతు, సోమ శ్రీకాంత్, బానోత్ రమేష్ బానోత్ శివాజీ మూడు సురేష్, గార్ల మండల బాధిత గిరిజన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపల్ మేనేజర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం

నర్సాపూర్, అక్టోబర్ 24:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఉ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నర్సాపూర్ మున్సిపల్ మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ..గత 4 సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న 2వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, కనీస వేతనం రూ.30,000/-గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు హెల్త్, సేఫ్టీ లేదని, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని, పట్టాదారులకు అనుగుణంగా నియామకాలు చేపట్టాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 60 వేల మందికి పైగా మున్సిపల్ కార్మికులు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత, హెల్త్ సౌకర్యాలు లేవని, ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినా, 3 సంవత్సరాలు గడుస్తున్నా హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఈ డిమాండ్ల సాధన కోసం 2026 అక్టోబర్ 26న (చలో హైదరాబాద్) రాష్ట్రవ్యాప్త పోరాటానికి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఉ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని, ఈ పోరాటంలో భాగస్వామ్యం కావడానికి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ మేనేజర్ ను కోరినట్లు తెలిపారు.

డిమాండ్లు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పుష్ప, రాములు, అనిత, అశోక్ , మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ నిబంధనల అమలుపై నిశిత పరిశీలన

నిజామాబాద్, అక్టోబర్ 24 :( విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో శనివారం అసిస్టెంట్ సైంటిస్టు (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) పోస్టుల భర్తీ కోసం సీ.బీ.టీ విధానంలో ఎగ్జామ్ నిర్వహించంగా,

పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ. కెమెరాలు పని చేస్తున్నాయా లేదా అన్నది గమనించారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణలో ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షా కేంద్రంలోని ఆయా గదుల వద్ద చేసిన ఏర్పాట్లను, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. ప్రధాన ప్రవేశ మార్గం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. పరీక్షా కేంద్రంలోని ఆయా గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి నిర్వాహకులకు



పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్ష జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు. ఈ నెల 26న జరుగనున్న పరీక్షలను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట డీ.ఐ.ఈ.ఓ రవికుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**– సర్పంచ్ మద్దెల వనజ స్వామి**



దౌల్తాబాద్,అక్టోబర్ 24(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం విద్యా వ్యవస్థను పటిష్టం చేయడమేనని సర్పంచ్ మద్దెల వనజ స్వామి అన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆమె బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాల్రెడ్డి, ఉపసర్పంచ్ దుర్గం దీపిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దెల స్వామి, వార్డు సభ్యుడు దుర్గని నరసింహులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో రైతుపై ఎస్సై దాడి

- సమగ్ర విచారణకు పోలీస్ కమిషనర్ ఆదేశం

- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చర్యలు తప్పవు - గజ్వేల్ ఏసీపీ నర్సింలు

గజ్వేల్, 24 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైతుపై సబ్ ఇన్‌స్పెక్టర్ దాడి చేశారనే ఆరోపణలపై సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, గజ్వేల్ ఏసిపి నర్సింలు స్పందించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశిస్తూ, బాధ్యుడైన ఎస్సైపై ప్రాథమిక చర్యలు తీసుకున్నారు. శుక్రవారం రోజున ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ముల మధ్య వ్యవసాయ బావి, ట్రాన్స్‌ఫార్మర్ నీటి వినియోగం విషయంలో కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఒకే ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా నీరు పారించుకోవాల్సి ఉండగా, నీళ్లు సరిగా రావడం లేదని ఆగ్రహంతో ఒక సోదరుడు ఫ్యూజులు తీసివేసి గొడవకు దిగాడు. ఈ విషయమై పరిష్కారం కోసం బాధితులు గజ్వేల్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఇరువర్గాలను స్టేషన్‌కు పిలిపించి మాట్లాడుతున్న సమయంలో, బాధితుల్లో ఒకరు విధుల్లో ఉన్న ఎస్సై మల్లారెడ్డితో తీవ్ర వాదనకు దిగారు. ఈ క్రమంలో ఆవేశానికి గురైన ఎస్సై ఆ వ్యక్తిపై చేయిచేసుకోవడంతో, బాధితుడు పక్కనే ఉన్న గోడకు తగిలి గాయపడ్డాడు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బాధితుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై గజ్వేల్ ఏసిపి నర్సింలు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా ఉ



ండాల్సిన పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు సేకరిస్తున్నామన్నారు. ఎస్సై తప్పు ఉన్నట్లు తేలితే తప్పకుండా చట్టపరమైన, తీవ్ర శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. కాగా, సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఉత్తర్వుల మేరకు, శనివారం రోజున గజ్వేల్ టౌన్ ఎస్సై మల్లారెడ్డిని సి.ఎ.ఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు




కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 25:కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు శనివారం కూకట్‌పల్లిలోని హేమదుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై గోపాల్ చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనతో కేక్ కట్ చేయించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, చలసాని నళినీకాంత్, రంగమోహన్, కిలారి బాబు, చావా శ్రీనివాస్, శివ చౌదరి, హరిప్రసాద్, కళ్యాణ్, ఆదినారాయణ, ఆలీ రమణ, హరిప్రసాద్ నాయుడు, పర్వేజ్, అశోక్, నవాజ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 25:తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు కోరారు. ఓటరు నమోదు కోసం ఫారం-18 సమర్పించాలని, దరఖాస్తుతో పాటు డిగ్రీ సర్టిఫికెట్ లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్, కన్సాలిడేటెడ్ మార్క్స్ మెమో, ఆధార్ కార్డు, అసెంబ్లీ ఓటరు గుర్తింపు కార్డు (జ్యూ×జ) నంబర్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, ప్రస్తుత మొబైల్ నంబర్, ఈ-మెయిల్ వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులు తమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం సమతానగర్‌లోని ఎంఎన్‌ఆర్ కాలేజీ రోడ్డులో ఉన్న తన కార్యాలయాన్ని సంప్రదించాలని నార్నె శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

### అక్కన్నపేట మండల బీజేపీ అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లపై నిజమైన అర్హులకే ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడం హాస్యాస్పదమని అక్కన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు రామచంద్ర మహేందర్‌రెడ్డి ఎద్దేవా చేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి చెప్పినప్పటికిని ఇందిరమ్మ కమిటీలో ఎంత మేరకు నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేశారు ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేశారు. మంత్రి కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇల్లు ఇస్తామన్నటు వంటి సంస్కృతిని పల్లెల్లోకి తీసుకొచ్చిన ఘనత మీ కాంగ్రెస్ పార్టీ నాయకులదని,పీఎం ఆవాస్ యోజన కింద వచ్చేటువంటి నిధులను వాడుకుంటూ పేరేమో ఇందిరమ్మ చెప్పుకుంటూ మీరు చేస్తున్న వింత నాటకాలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇల్లు లేని నిరుపేదలు మన మండలంలో చాలామంది ఉన్నారు కూలిన ఇల్లులు రేకుల ఇల్లులు ఉన్నవారిని కాదని కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తూ మీ క్యాంప్ కార్యాలయం నుండి వచ్చిన జాబితానే ఫైనల్ చేయాలనేటువంటి మీ ఆలోచనకు బీజేపీ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వెంటనే నిజమైన అర్హులకు మాత్రమే ఇల్లు కేటాయించాలన్నారు.

# ఆప్యాయ పలకరింపు.. ఆరోగ్యంపై ఆరా!

### మాజీ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 24 : ఆపదలో ఉన్నవారిని పలకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం మానవీయ బాధ్యతకు నిదర్శనం. ఈ క్రమంలో సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్‌ను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ పరామర్శించారు. మోకాలి శస్త్రచికిత్స అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాస్ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాజీవితంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్, మాజీ ఏఎంసీ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ భీలు నాయక్, భూక్య మంగ, మాజీ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు,ఉపాధ్యక్షుడు గొల్లేని రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడబోయిన మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎర్రం సరోజన, వార్డు సభ్యులు పొన్న ప్రవీణ్, పల్లపు అరుణ, గణేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు సాధు ప్రతాప్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఎల్లారెడ్డి, గంగాధర్, సాయికిరణ్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, సత్తయ్య, సంపత్, యూత్ నాయకులు చందు, శేఖర్, టిల్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ గద్దల రమేష్, హుస్నాబాద్ లో అబ్బాస్ అలీ



కురుంబాన్ని పరామర్శ

హుస్నాబాద్ నియోజకవర్గం, అక్కన్నపేట మండల పరిధిలోని చౌటపల్లి గ్రామ మాజీ సర్పంచ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గద్దల రమేష్ తండ్రి పరమపదించగా,హుస్నాబాద్ లో అబ్బాస్ అలీ మరణించగా వారి పార్థివదేహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, వారి కుటుంబాలకు అండగా ఉంటామని సతీష్ కుమార్ భరోసా ఇచ్చారు.

## ఎల్‌నినో పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

నిజామాబాద్, అక్టోబర్ 24 :( విజన్ ఆంధ్ర) జిల్లాలో ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం లోటు ఏర్పడి కరువు పరిస్థితులు తలెత్తే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చైర్మన్‌గా వ్యవహరించనుండగా, జిల్లా వ్యవసాయ అధికారిని మెంబర్ కన్వీనర్‌గా, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, నీటిపారుదల శాఖ జిల్లా అధికారి, మిషన్ భగీరథ సూపరింటెండింగ్ ఇంజినీర్, ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు కమిటీ సభ్యులుగా ఉన్నారు.

కరువు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడం, వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం, కరువు నివారణ ప్రణాళిక అమలు తీరును నిశితంగా పరిశీలించడం తదితర బాధ్యతలను ఈ కమిటీ నిర్వర్తిస్తుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. వర్షపాతం లోటు, భూగర్భ జలాల స్థితిగతులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలను ప్రతి వారం సమీక్షించడం, ప్రభావిత గ్రామాలను సందర్శించి పరిస్థితులను అంచనా వేసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం, సంబంధిత శాఖల ద్వారా కరువు నివారణ చర్యల అమలును పర్యవేక్షించడం, పంటల వైవిధ్యీకరణ, తాగునీటి సరఫరా, పశువులకు దాణా, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై జిల్లా స్థాయి కమిటీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు. కరువు ప్రభావం నెలకొనేందుకు అవకాశం ఉన్న మండలాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి తక్షణ నివారణ చర్యలు చేపట్టడం, వాస్తవ పరిస్థితులపై రోజువారీ నివేదికలను సమర్పిస్తుందని, తద్వారా ప్రభుత్వానికి అవసరమైన సమాచారాన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# గజ్వేల్‌లో స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

- 300 మందికి పైగా లబ్ధిదారులకు ఉచిత వైద్య పరీక్షలు
- బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్‌నెస్ మాసం సందర్భంగా మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత
- ముందస్తు ఆరోగ్య పరీక్షలే దీర్ఘకాలిక ఆరోగ్యానికి రక్షణ
- స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ తెలంగాణ బిజినెస్ హెడ్ శ్రీనివాస్

గజ్వేల్, 24 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ ఆధ్వర్యంలో శనివారం సమగ్ర ఉచిత 'మల్టీ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్' నిర్వహించారు. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సహకారంతో, పలు ప్రముఖ ఆసుపత్రుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పద్మాభాయ్ నర్సింగరావు, కౌన్సిలర్లు మరియు లయన్స్ క్లబ్ ప్రతినిధులు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంప్ ద్వారా 300 మందికి పైగా ప్రజలకు ఉచితంగా ముందస్తు వైద్య పరీక్షలు, నిపుణుల సంప్రదింపులు అందించారు. వ్యాధులను తొలిదశలోనే గుర్తించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పాప్ స్మియర్, 40 ఏళ్లు పైబడిన మహిళలకు మామోగ్రఫీ పరీక్షలు. 40 ఏళ్లు పైబడిన వారికి ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ (ఎముకలు, కీళ్ళు), గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్ సేవా సంప్రదింపులు. ఈ.ఎన్.టి, ఆడియోమెట్రీ, ఐ (కంటి) పరీక్షలు, దంత



వైద్య పరీక్షలు, క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిచారు. ఈ సందర్భంగా స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ తెలంగాణ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ కేబీబీ మాట్లాడుతూ "దీర్ఘకాలిక ఆరోగ్య పరిరక్షణలో ముందస్తు వైద్య పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళలు క్రమం తప్పకుండా బ్రెస్ట్ క్యాన్సర్ ముందస్తు పరీక్షలు చేయించుకోవాలి. తొలిదశలోనే వ్యాధులను గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స అందించవచ్చని, తెలంగాణ వ్యాప్తంగా ఇటువంటి హెల్త్ క్యాంప్‌ల ద్వారా ప్రజలలో ఆరోగ్య అవగాహన పెంపొందిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ జోనల్ మేనేజర్ యుగంధర్, బ్రాంచ్ మేనేజర్ శివ ప్రసాద్, సీనియర్ సేల్స్ మేనేజర్ రాధాకృష్ణ, హెచ్‌ఆర్‌ఎమ్ ప్రతినిధి షారోన్, పాల్గొన్న వివిధ ఆస్పత్రుల (రేనోవా గ్రూప్, మా ఈఎన్‌టీ హాస్పిటల్, ఆదితి హాస్పిటల్, గజ్వేల్ ఐ హాస్పిటల్, డాక్టర్ చరణ్స్ డెంటల్ హాస్పిటల్) వైద్య బృందాలు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## లింగాయపల్లి తండా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**- గ్రామ అధ్యక్షుడిగా గూగులోతు వినోద్, ఉపాధ్యక్షుడిగా గూగులోత్ రాజు**

దౌల్తాబాద్,అక్టోబర్ 24(విజన్ ఆంధ్ర): మండలంలోని లింగాయపల్లి తండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గూగులోతు వినోద్, ఉపాధ్యక్షుడిగా గూగులోత్ రాజును ఎన్నుకున్నారు. గ్రామంలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో నూతన కమిటీ కీలకంగా వ్యవహరించాలని నాయకులు సూచించారు.



## నిజాయితీ చాటుకున్న పోలీసు సిబ్బంది

**- దొరికిన బ్యాగులోని ఐఫోన్, రూ.10 వేల నగదు, రెండు బంగారు ఉంగరాలను యజమానికి అప్పగింత**

**- పోలీసు సిబ్బందిని అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

మెదక్, అక్టోబర్ 24:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ) : ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది శ్రీకాంత్, భూపాల్ నిజాయితీని చాటుకున్నారు. శనివారం ఏడుపాయల ఆలయ గోపురం వద్ద వారికి ఒక నల్లటి బ్యాగు దొరికింది. దానిని తెరిచి చూడగా ఒక ఐఫోన్, రూ. 10 వేల నగదు, రెండు బంగారు ఉంగరాలు ఉన్నాయి. వెంటనే ఆ బ్యాగును తీసుకొని ఆలయ ఈఓ కార్యాలయానికి వెళ్లి, యజమాని కోసం వేచి ఉన్నారు. ఇంతలో కూకట్‌పల్లికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి అక్కడికి వచ్చి తన బ్యాగు పోయిందని తెలిపాడు. బ్యాగులోని వస్తువుల వివరాలను అడిగి నిర్ధారించుకున్న అనంతరం, ఆలయ ఈఓ సమక్షంలో బ్యాగును యజమానికి అప్పగించారు.



దొరికిన విలువైన వస్తువులను భద్రంగా ఉంచి, వాటిని యజమానికి తిరిగి అందించిన పోలీసు సిబ్బంది శ్రీకాంత్, భూపాల్ నిజాయితీ, బాధ్యతాయుతమైన విధి నిర్వహణను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అభినందించారు. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరిస్తూ ప్రజలకు పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంచాలని ఈ సందర్భంగా సూచించారు.

# నీటి చుక్కను వృథా చేయొద్దు.. విద్యుత్‌ను నిర్లక్ష్యంగా వినియోగించొద్దు!

**- ఎల్‌నినో ప్రభావంపై మాట, పాటలతో సాంస్కృతిక సారథి బృందం చైతన్యం**

దౌల్తాబాద్,అక్టోబర్ 24(విజన్ ఆంధ్ర): వాతావరణ మార్పులు, వర్షాలపై అనిశ్చితి, నీటి వనరులపై పెరుగుతున్న ఒత్తిడి నేపథ్యంలో ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టుకోవాలని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని, రైతులు తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని తెలంగాణ సాంస్కృతిక సారథి దుబ్బాక బృందం కళాకారులు ప్రజలకు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కళాకారులు మాట, పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా కళాకారులు మాట, పాటల రూపంలో ఎల్‌నినో ప్రభావం, నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలను ప్రజలకు



వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవించే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు సాగు ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవడంతో పాటు, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని అవగాహన కల్పించారు. వ్యవసాయానికి అవసరమైన నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కళాకారులు తమ పాటల ద్వారా సందేశమిచ్చారు. బోర్లు, మోటార్ల ద్వారా నీటిని వినియోగించే సమయంలో అవసరానికి మించి వాడకుండా చూడాలని, విద్యుత్‌ను కూడా బాధ్యతాయుతంగా వినియోగించాలని వివరించారు. నీరు, విద్యుత్ ఆదా చేయడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను కొంతవరకు తగ్గించుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై కూడా కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. పథకాల ఉద్దేశాలు, వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను సులభంగా అర్థమయ్యేలా పాటలు, సంభాషణలతో వివరించారు. సాధారణ ప్రజలకు చేరువయ్యే విధంగా కళారూపాలను ఉపయోగించి సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి దుబ్బాక బృందం టీమ్ లీడర్ బిట్ల ఎల్లయ్యతో పాటు ఆస రామారావు, కమ్మరి నర్సయ్య, పిల్లుట్ల ప్రకాశ్, జినుక దేవదాసు, తుమ్మల ఎల్లయ్య, సందుర్ల శేఖర్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి పొంచి ఉంది పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండండి

## - నీటి లభ్యత తక్కువగా ఉండే అవకాశం.. రైతులకు వ్యవసాయ అధికారుల సూచన

సిర్గాపూర్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 24 : రానున్న యాసంగి సీజన్‌లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు దూరంగా ఉండి, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. శనివారం సిర్గాపూర్ గ్రామంలోని వరి పొలాలను నారాయణఖేడ్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ప్రవీణ్ చారి, సిర్గాపూర్ మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ప్రవీణ్ చారి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భూగర్భ జలాలు తగ్గే ప్రమాదం ఉన్నందున, అధిక నీరు అవసరమయ్యే వరి సాగుతో నష్టాలు ఎదురుకాకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కోరారు. శనగ, వేసవి పెసర, మినుము తదితర పప్పుధాన్యాలను సాగు చేయడం ద్వారా నీటిని, పెట్టుబడి ఖర్చులను ఆదా చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందించే రాయితీలు, వ్యవసాయ శాఖ సలహాలను సద్వినియోగం చేసుకొని లాభదాయకమైన పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ పర్యటనలో వ్యవసాయ విస్తరణ అధికారులు భాస్కర్, శివరథ్, సిర్గాపూర్, చీమల్‌పహాడ్ గ్రామాల సర్పంచులు, తండా సర్పంచులు, స్థానిక రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## ముచ్చం గ్రామంలో డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచి యాదగిరి

విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ముచ్చర్ల సర్పంచ్ యాదగిరి ప్రారంభించారు ఎబఎష్ట్రఘ్రుశ్రీ తీఘ గ్రామ శివారులో గల వేక పరిశ్రమ నుండి సి ఎస్ ఆర్ నిధులు ఐదు లక్షల సాయంతో చేపట్టనున్నాయి పనులకు ఆయన భూమి పూజ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఆర్థిక సహకారం అందిస్తున్న పరిశ్రమ యజమానానికి పరిశ్రమ ప్రతినిధులకు సర్పంచ్ తో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు సహకారం ఎల్లప్పుడూ పరిశ్రమకు ఉంటుందని గ్రామస్తుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో అధ్వాన్న పరిస్థితులు..

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 24(విజన్ ఆంధ్ర ) : మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, వైద్య సేవలు, పరిసరాల పరిశుభ్రతను మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ ,మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నేడు పరిశీలించారు నిన్న ఆసుపత్రిలోని పీడియాట్రిక్ వార్డులో సీలింగ్ కూలిన ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ , నేడు ఆసుపత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత లోపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటుగా స్పందిస్తూ..

"ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం ఆందోళనకరం అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు భరోసా కల్పించాల్సింది పోయి, ఆసుపత్రిలోనే భయాందోళనకు గురయ్యే పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి?

చిన్నపిల్లలకు చికిత్స అందించే పీడియాట్రిక్ వార్డులో సీలింగ్ కూలడం, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత లోపించడం ప్రభుత్వ పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి

ప్రజల ఆరోగ్యం, రోగుల భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్యత కాదా?

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రభుత్వ



ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. సీలింగ్ కూలిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఆసుపత్రిలో పరిశుభ్రతను మెరుగుపరిచి, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలి. ప్రజల ప్రాణాలతో ముడిపడిన వైద్య రంగం విషయంలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదు" అని ఆమె డిమాండ్ చేశారు

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలోని సమస్యలను వెంటనే పరిష్కరించి రోగులకు సురక్షితమైన వైద్య వాతావరణం కల్పించాలని లిమాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

## ఐసీజేఎస్ పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలి

## మల్టీ జోన్--1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలు

మెదక్, అక్టోబర్ 24:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ) : మెదక్ జిల్లా తూప్రాన్ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని మల్టీ జోన్--1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఐజీకి మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఐజీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం కార్యాలయ రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు, పెండింగ్, దర్యాప్తు, ట్రయల్ దశలో ఉన్న కేసుల వివరాలను సమీక్షించారు. గ్రేవ్, పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి కేసులో నిర్దేశిత ఎస్ఓపీని పాటించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఐసీజేఎస్ (×జజీూ) వ్యవస్థ పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని, ఈ-సాక్ష్య (వ-ఝుఎంష్ట్రఝు), ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని, నిర్ణీత గడువులోగా ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలని స్పష్టం చేశారు. దొంగతనాల నివారణకు రాత్రి గస్తీ, వాహన తనిఖీలు ముమ్మరం చేసి, అనుమానితులపై నిఘా ఉంచాలని ఆదేశించారు. నాన్



బెయిలబుల్ వారెంట్లు (చీదీఔ) జారీ అయిన నిందితులను త్వరగా గుర్తించి కోర్టులో హాజరుపరచాలన్నారు. డీఎస్పీలు ప్రతి నెల కనీసం రెండు పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి, సిబ్బంది పనితీరు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పరిష్కారాన్ని సమీక్షించాలని సూచించారు.

కార్యాలయాల్లో 5ఎస్ విధానాన్ని అమలు చేస్తూ రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఐజీ స్పష్టం చేశారు.

ఈ తనిఖీలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, డియస్పి నరేందర్ గౌడ్, సీఐ లు సైదా, వెంకట రాజా గౌడ్, ఎసై లు సిబ్బంది ఉన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర)అక్టోబర్ 25: బాలాజీ నగర్ డివిజన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బి. సంజీవరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల భాగస్వామ్యం కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు.కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల జశ్వంత్ రావు (దేశాల్), మేకల మైఖేల్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, విట్టల్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డిని సన్మానించిన ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి గారిని హత్నూర పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వ కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా హత్నూర మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి రాజేందర్ మాట్లాడుతూ ఈనెల 22న జరిగిన పండుగ సాయన్న జయంతి వేడుకలు విజయవంతం కావడానికి పోలీస్ శాఖ ద్వారా అందించిన సహకారానికి గుర్తుగా ఈ సన్మానం చేశామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హత్నూర మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి రాజేందర్ కాసాల సర్పంచ్ కొటాల వెంకటేశం లింగాపూర్ సర్పంచ్ మణిదీప్ పల్పనూరు సర్పంచ్ ఆంజనేయులు ముదిరాజ్ సంఘం నాయకులు దుర్గయ్య రవి తలారి యాదగిరి పన్యాల రాజు హత్నూర యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అర్బన్ వైస్ ప్రెసిడెంట్‌గా పంతంగి హర్ష యాదవ్ నియామకం



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 25: భారతీయ జనతా పార్టీ యువజన విభాగమైన భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) రంగారెడ్డి అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా పంతంగి హర్ష యాదవ్ నియమితులయ్యారు.

ఈ సందర్భంగా పంతంగి హర్ష యాదవ్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాసరెడ్డికి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తోపుకొండ మైపాల్ రెడ్డికి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్‌కు, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు పొట్లపల్లి సాయికుమార్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, యువతను పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షిస్తూ బీజేవైఎంను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని హర్ష యాదవ్ పేర్కొన్నారు. యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

# వెట్టిచాకిరి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

## ‘స్వేచ్ఛా రథం’ ప్రచార వాహనం ప్రారంభం

## ----జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, అక్టోబర్ 24:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి )
వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. శనివారం మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కార్మిక శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంస్థ సమన్వయంతో వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన ‘స్వేచ్ఛా రథం’ ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెట్టి చాకిరి, బలవంతపు శ్రమ నుంచి కార్మికులకు విముక్తి కల్పించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. కార్మికులు తమ హక్కులను తెలుసుకోవాలని, వారి రక్షణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇటుక బట్టీలు, చేపలు, రొయ్యల పెంపక కేంద్రాలు, గనులు, రాతి క్వారీలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇతర అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు ఈ ప్రచార వాహనం ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

వెట్టిచాకిరి బాధితులు, అటువంటి పరిస్థితులను గుర్తించిన ప్రజలు



టోల్‌ఫ్రీ నంబర్ 080-69434343ను సంప్రదించి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక కళాజాత బృందం వెట్టిచాకిరి నిర్మూలనపై ప్రదర్శన ఇవ్వనున్నారన్నారు.

అనంతరం వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేస్తామని అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు సత్యేంద్ర ప్రసాద్,తిరుపతి,సయ్యద్ కౌమార్దీన్,ఏఎంసి చైర్మన్ఉప్పలయ్య, మెదక్ సి ఐ రాజశేఖర్,నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

## - న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ

## - జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి గుర్తుచేశారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియ సుదీర్ఘకాలం నిలిచిపోయిందని తెలిపారు. 2022లో న్యాయపరమైన అడ్డంకులు తొలగిన తర్వాత కూడా గతంలో ఈ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చొరవ తీసుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి 2024 సెప్టెంబర్ 8వ తేదీన రవీంద్ర భారతిలో కార్యక్రమాన్ని నిర్వహించి భూమిని సొసైటీకి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం సుప్రీంకోర్టు



తుది ఉత్తర్వుల నేపథ్యంలో మరోసారి న్యాయపరమైన సమస్యలు ఎదురుకావడంతో ఈ అంశానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సహచర మంత్రులతో పలుమార్లు చర్చించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే అంశంపై సమగ్రంగా సమీక్షించినట్లు మంత్రిగారు వెల్లడించారు. జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు పునరావృతం కాకుండా, చట్టపరమైన చిక్కులు లేని విధంగా, కుటుంబాలతో గౌరవంగా నివసించేందుకు అనువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని మరోసారి కాంగ్రెస్ పాలనలోనే ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరేలా, అందరికీ ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

## ఆదిలాబాద్ రిమ్స్‌లో మళ్లీ విషాదం

**- బాలింతతో పాటు ఇద్దరు కవల శిశువుల మృతి**

**- బాలింతతో పాటు ఇద్దరు శిశువులు మృతి...దళిత జాక్ ప్రెసిడెంట్ కాంబ్లె ప్రజ్ఞశీల్**

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో వరుసగా చోటుచేసుకుంటున్న మరణాల ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని,నెల రోజుల క్రితం పసిపిల్లల మృతి ఘటన ప్రజలను కలిచివేయగా, ఆ ఘటన మరువకముందే బాలింతతో పాటు ఇద్దరు కవల శిశువులు మృతి చెందిన ఘటన వెలుగులోకి రావడం హృదయవిదారకమని అన్నారు . ఒకే కుటుంబంలో మూడు ప్రాణాలు కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటు కాగా, ఈ ఘటన ప్రభుత్వ వైద్య సేవలు, ఆసుపత్రి పర్యవేక్షణపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోందని అనుమానం వ్యక్తం చేసారు మృతులు వెనుకబడిన ఆదివాసీ సమాజానికి చెందినవారు కావడం బాధాకరమన్నారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందేలా పటిష్టమైన వ్యవస్థ ఉండాలి. పేద, ఆదివాసీ కుటుంబాలు వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యానికి గురికాకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ ఘటనలో వైద్యుల నిర్లక్ష్యం జరిగిందా? అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందాయా? తల్లి, శిశువుల ఆరోగ్య పరిస్థితిని తగిన విధంగా పర్యవేక్షించారా? అనే అంశాలు ప్రభుత్వంపై ఉందన్నారు. రిమ్స్ డైరెక్టర్, సంబంధిత అధికారులు తమ పర్యవేక్షణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తల్లి–శిశు సంరక్షణకు అవసరమైన వైద్యులు, సిబ్బంది, పరికరాలు, అత్యవసర చికిత్సా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అనే అంశాలపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేసారు .బాలింతతో పాటు ఇద్దరు కవల శిశువుల మృతి ఘటన పై విచారణ జరపాలనీ డిమాండ్ చేశారు.

## అటవీ విస్తీర్ణం పెంపుదల, కలప,జంతువుల స్మగ్లింగ్ అరికట్టడమే ధ్యేయం

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్, అక్టోబర్ 24:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ) : శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , జిల్లా అటవీ సంరక్షణ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి , పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో అడవుల సంరక్షణకు ,పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో అటవీ భూముల ఆక్రమణకు గురికాకుండా కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, సరిహద్దులను జియో–ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని నిర్ణయించారు.

పోడు భూముల సమస్యలు, అక్రమ కలప రవాణా వన్యప్రాణుల వేటను అరికట్టడానికి అటవీ , పోలీస్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.

అటవీ సరిహద్దు గ్రామాల్లోని ప్రజలకు, యువతకు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని,

అటవీ సంరక్షణలో వారిని భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా అటవీ శాఖ అధికారి జో జి మాట్లాడుతూ..అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అడవుల రక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ,డిఎస్పీ ప్రసన్న కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల సబ్ స్టేషన్ ముందు బిజెపి ఆధ్వర్యంలో రైతులతో ధర్నా.

వీపనగండ్ల అక్టోబర్ 24 విజన్ ఆంధ్ర : వీపనగండ్ల మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్ల చేతికొచ్చిన పంటలు ఎండుతున్నాయని శనివారం బిజెపి కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు ఆధ్వర్యంలో వీపనగండ్ల సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక మంత్రి కొల్లాపూర్ నియోజక వర్గ అన్ని మండలాలో పంటలు ఎండుతుంటే రైతులకు సాగునీరు కరెంటు ఇవ్వడం చేతకాని ప్రభుత్వం ఓట్ల ముందు ఒక మాట ఓట్ల తర్వాత ఒక మాట మాటలు మారుస్తూ పబ్బం కడుక్కుంటున్నారని కనీసం వేసుకున్న పంటల కైనా కరెంటు నీళ్లు ఇప్పించి రైతుల పంటలను కాపాడాల్సిన ప్రభుత్వం ఎక్కడా అని ఆయన నిలదీశారు స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు దీక్షకు అధికారులతో సమీక్ష నిర్వహించి రైతులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు



# ప్రజా సమస్యలు గాలికి.. మండల సమావేశం మొక్కుబడిగా!

**-గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు.. పరిష్కారానికి నిధుల కొరత**

**-సమావేశానికి హాజరుకాని విద్యుత్ ఏఈపై సర్పంచుల ఆగ్రహం**



వీపనగండ్ల, అక్టోబర్ 24, విజన్ ఆంధ్ర : వీపనగండ్ల మండలంలో గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు పేరుకుపోతున్నా, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు కాకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, మురుగునీటి సమస్యలపై వారు తమ అసంతృప్తిని వెల్లడించారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరసింహ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుత్ ఏఈ గైర్హాజరుపై సర్పంచుల ప్రశ్నలు

మండల సర్వసభ్య సమావేశానికి విద్యుత్ శాఖ ఏఈ హాజరుకాకపోవడంపై సర్పంచులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో సంబంధిత అధికారి సమావేశానికి రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు కనుగొనేందుకే సమావేశాలు నిర్వహిస్తున్నారని, అయితే కీలక శాఖల అధికారులు గైర్హాజరవడం వల్ల సమావేశాల ఉద్దేశం నెరవేరడం లేదని అభిప్రాయపడ్డారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో గ్రామస్తుల ఇబ్బందులు

మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మురుగునీటి పారుదల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని సర్పంచులు పేర్కొన్నారు. మురుగునీరు సక్రమంగా పారకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు అందుబాటులో లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందని తెలిపారు. నిధుల కొరత కారణంగా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు నిలిచిపోతున్నాయని, సంబంధిత శాఖల అధికారులు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాపై అసంతృప్తి

గ్రామాల్లో తాగునీటి సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయని సర్పంచులు సమావేశంలో ప్రస్తావించారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి: తహసీల్దార్ కాజా మైనుద్దీన్

ఈ సందర్భంగా తహసీల్దార్ కాజా మైనుద్దీన్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. నీటి వనరులను జాగ్రత్తగా ఉపయోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులు ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేందుకు ముందుకు రావాలని కోరారు. సమస్యల పరిష్కారంపై అధికారుల దృష్టి సారించాలి మండలంలోని గ్రామాల్లో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశాల్లో చర్చించడానికే పరిమితం కాకుండా, వాటి పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని సర్పంచులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి డాక్టర్ కేశ్వర్ గౌడ్, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు ముంత జ్యోతి, బిచ్చన్న యాదవ్, దొడ్డ కవిత, మీసాల పార్వతమ్మ, స్వరాజ్ లక్ష్మి, సుదర్శన్ రెడ్డి, బత్తుల బాలరాజు యాదవ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకపు సరుకులు పంపిణీ చేస్తున్న నాకాప్ సంస్థను రద్దు చేయాలి

**- కొత్త టెండర్లు పిలిచి హాస్టల్స్ కి సరుకులు సరఫరా చేయాలి.**

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్...**

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని హాస్టల్స్ కి నాకాప్ సంస్థ ద్వారా కేజీబీవీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలలో మరియు ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్స్ ల కు నాసిరకమైన సరుకులు అందిస్తున్నారు. అంతేకాకుండా 30 సరుకులు అందించవలసిన నాకాప్ సంస్థ కేవలం 15 సరుకులు మాత్రమే అందించడం వలన హాస్టల్ వార్డెన్లు మరియు హెచ్ఎంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సరుకులు పుచ్చులు, పురుగులు ఇతర డ్యామేజితో ఇవ్వడంతో హాస్టల్ వార్డెన్లు, హెచ్ఎంలు తీవ్ర భయాందోళనలు పడుతున్నారు.ఇలాంటి నాసిరకమైన సరుకులు రావడం వలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు, సమస్యలు మరియు ఫుడ్ పాయిజన్లు అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి నాకప్ సంస్థ ద్వారా అందిస్తున్న సరుకులపై పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకుని నాకాప్ సంస్థను రద్దు చేయాలి గతంలాగా కొత్త టెండర్లను పిలిచి ఆ టెండర్ల ద్వారా అన్ని హాస్టల్స్ కి సరుకులు అందించి విద్యార్థులకు నాణ్యత కలిగిన సరుకులు అందించే విధంగా అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తరపున కోరారు.

# సర్వే నంబర్ 87 ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి.ఎంఐఎం

## వివాదాస్పద భూమిలో ప్రహరీ గోడ నిర్మాణ ప్రయత్నాలను విరమించుకోవాలి



మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 24 విజన్ ఆంధ్ర : మంచిర్యాల పట్టణంలోని సర్వే నంబర్ 87లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిరక్షించి, అక్కడ అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నాలను శాశ్వతంగా అడ్డుకోవాలని ఎంఐఎం మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ షకీర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇబ్నీ అఫాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్కు వినతిపత్రం సమర్పించారు.సదరు భూమి ప్రభుత్వ భూమిగా నమోదైందని, 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, ఈ భూమికి సంబంధించి కోర్టులో కేసు పెండింగ్లో ఉందని నాయకులు పేర్కొన్నారు. అయినప్పటికీ కొందరు వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించేందుకు ప్రయత్నించడంతో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సయ్యద్ ఇబ్నీ అఫాన్ తెలిపారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ను స్థల పరిశీలనకు పంపించి నిర్మాణ పనులను నిలిపివేయించినట్లు ఆయన వెల్లడించారు. తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇదే ప్రాంతంలో గతంలో 2026 జూన్ 24న పేద చిరు వ్యాపారులకు చెందిన దుకాణాలను తొలగించారని, దీనివల్ల సుమారు 150 కుటుంబాల జీవనోపాధిపై ప్రభావం పడినట్లు నాయకులు పేర్కొన్నారు. మరోసారి వివాదాస్పద ప్రభుత్వ భూమిలో నిర్మాణ ప్రయత్నాలు జరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సంబంధిత అధికారులు ప్రభుత్వ భూమి రికార్డులు, 22-ఏ జాబితాలోని వివరాలు, పెండింగ్లో ఉన్న కోర్టు కేసును పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరారు. చట్టానికి, కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఎలాంటి నిర్మాణాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడటంతో పాటు పేద చిరు వ్యాపారులు, బాధిత కుటుంబాల హక్కులు మరియు జీవనోపాధిని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి అని, దాని పరిరక్షణకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మహమ్మద్ షకీర్ అహ్మద్, సయ్యద్ ఇబ్నీ అఫాన్ కోరారు.

# మహబూబాబాద్ జిల్లాలో విషాదం..

## – వ్యవసాయ బావిలో యువతి మృతదేహం

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 24(విజన్ విజన్ ) : మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహేశ్వరి (21) వ్యవసాయ బావిలో మృతదేహమై కనిపించింది.

నాలుగేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన శేఖర్ను ప్రేమ వివాహం చేసుకున్న మహేశ్వరికి తొమ్మిది నెలల పాప శరణ్య, రెండేళ్ల కుమారుడు దేవాన్స్ ఉన్నారు.

శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహేశ్వరి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతికారు. ఈ క్రమంలో వ్యవసాయ బావిలో ఆమె మృతదేహాన్ని గుర్తించారు.

మహేశ్వరి మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఆదిలాబాద్ పట్టణం లోని వడ్డెర బస్తీలో భారీగా దేశీదారు పట్టివేత

## – ఇద్దరిపై కేసులు, కారు సీజ్

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణంలోని వడ్డెర బస్తీలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ పోలీసులు భారీగా అక్రమ దేశీ మద్యాన్ని పట్టుకున్నారు. మహారాష్ట్ర నుండి మద్యం తీసుకొచ్చి నిల్వ ఉంచారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని ఆదిలాబాద్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు.

ఌ23.న ఆదిలాబాద్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ మరియు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

దాడుల్లో పట్టుబడిన వివరాలు:

1. మక్కల సుజాత, భర్త పేరు రాము, నివాసం వడ్డెర బస్తీ, ఆదిలాబాద్. ఈమె ఇంట్లో తనిఖీలు చేయగా సుమారు రూ. 36,000/- విలువ కల్గిన 90 ఎంఎల్ పరిమాణం గల (81) లీటర్ల (900) దేశీదారు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.
2. దారంగుల గణేష్, తండ్రి పేరు మారయ్య, నివాసం వడ్డెర బస్తీ. ఇతను ఇందిరానగర్ వెళ్ళు దారిలో మారుతి సుజుకి సిఫ్ట్ డెజైర్ కారులో మద్యం రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. ఇతని వద్ద నుండి సుమారు రూ. 96,000/- విలువ కల్గిన 90 ఎంఎల్ పరిమాణం గల (216) లీటర్ల (2400) దేశీదారు మద్యం బాటిళ్లను మరియు కారును స్వాధీనం చేసుకున్నారు.

ఈ దాడుల్లో సదరు ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

ఈ దాడుల్లో ఆదిలాబాద్ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్, దేవేందర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (ట్రైనీ), డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ మరియు సిబ్బంది కృష్ణ, శివ కుమార్, మధు, నరేష్, బీరయ్య, హరీష్, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

ఎవరైనా దేశీదారు మద్యం రవాణా, విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్ హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించడంలో పీఎం రాహత్ పథకం కీలక పాత్ర పోషిస్తుంది

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మెదక్, అక్టోబర్ 24:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ) పీఎం రాహత్ (ప్రైమ్ మినిస్టర్ రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ హాస్పిటలిజేషన్ అండ్ అస్యూర్డ్ ట్రీట్మెంట్) పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో అత్యవసర వైద్యం అందించడం, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల అనుసంధానం, నిధుల విడుదల ప్రక్రియపై చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని ఆసుపత్రిలో చేర్పించడానికి పోలీస్ ఆమోదిత కేసులకు గరిష్టంగా 1 లక్షా 50 వేల రూపాయల వరకు పూర్తి చికిత్స అందించే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు.

ప్రమాదం తర్వాత బాదితుల ప్రాణాలు కాపాడేందుకు గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఈ సమయంలో వేగంగా స్పందించాలని అన్నారు.




ఈ పథకం సమర్థవంతమైన అమలు కోసం జిల్లా కలెక్టర్లు రహదారి భద్రత కమిటీలతో సమన్వయం చేసుకొని, జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు.

ప్రమాదాల నివారణకు, బాధితుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయడానికి టీఎంఎస్ 2.0 పోర్టల్ను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా బాధితుల చికిత్స ఖర్చులను నేరుగా ఆసుపత్రులకు చెల్లించే విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలలో ఈ పథకంపై అవగాహన కల్పించాలని అన్నారు. అత్యవసర సేవల కోసం 112, సిసిటిఎన్ఎస్ వ్యవస్థలతో అనుసంధానం చేయడం ద్వారా బాధితులకు వేగవంతమైన సేవలు అందుతాయని వివరించారు. ప్రతి జిల్లాలోనూ ఈ పథకం అమలును కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎస్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు.

వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం రాహత్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత శాఖలు వెంటనే అప్రమత్తమవ్వాలని అన్నారు. నగదు, బాదితుల సమాచారం అందుబాటులో లేని కారణంగా వైద్యసేవలు నిరాకరించకూడదన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ నష్టాలను తగ్గించాలని తెలిపారు. ఈ వీసీలో రవాణా శాఖ అధికారి చక్రవర్తి,రవి తేజ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో పుట్ట గొడుగుల్లా పాల కేంద్రాలు కల్తీ పాలు నాసిరకం పన్నీర్ తో ప్రజా ఆరోగ్యానికి ముప్పు

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర) : పాలు ప్రతి ఇంట్లో నిత్యం వినియోగించే ఆహారం చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఎంతో మంది పాలపై ఆధారపడతారు ఇలాంటి పాల నాణ్యత పైనే ఇప్పుడు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పుట్టగొడుగుల వెలుస్తున్న పాల విక్రయ కేంద్రంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా ఆహార భద్రత నిబంధనల ప్రకారం వ్యాపారాలు సాగిస్తున్నాయా అన్న ప్రశ్నలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

ఒకప్పుడు పాడి రైతుల నుంచి నేరుగా పాలు కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది ప్రస్తుతం పట్టణంలోని పలు వీధుల్లో పాల విక్రయ కేంద్రాలు ఏర్పాటు అవుతున్నాయి వ్యాపార కేంద్రాలు. పెరగడం వినియోగదారులకు అందుబాటులో ఉన్నప్పటికీ పాల నాణ్యత నిల్వ విధానం లైసెన్సులు పరిశుభ్రతపై పర్యవేక్షణ అవసరమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి కొన్ని కేంద్రాల్లో పాలలో నీళ్లు కలపడం పాలపొడి లేదా ఇతర పదార్థాలతో నాణ్యతను ప్రభావితం చేసే విధంగా విక్రయాలు జరుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి అయితే ఈ ఆరోపణలను అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ పెరుగుతుంది.

కొనుగోలు చేసిన పాలు త్వరగా పాడవడం పెరుగు సరిగా తోడుకోకపోవడం నెయ్యి సహజమైన వాసన లేకపోవడం వంటి అనుభవాలను కొందరు వినియోగదారులు చెబుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతుంది ఇలాంటి లక్షణాల ఆధారంగా మాత్రమే పాలు. కల్తీవని నిర్ధారించలేమని నాణ్యతను శాస్త్రీయ పరీక్షల ద్వారా నిర్ధారించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు పాల నాణ్యతలో లోపాలు ఉన్న కల్తీ పదార్థాలు కలిపిన ప్రజాలఅరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంది ముఖ్యంగా చిన్నారులు వృద్ధుల విషయంలో ఆహార భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం.

పాల విక్రయ కేంద్రాల్లో పన్నీర్ విక్రయాల నాణ్యత పైన వినియోగదారులు సందేహాలు వ్యక్త చేస్తున్నారు నాసిరకం ముడి పదార్థాలతో తయారు చేసిన లేదా సరిగా నిల్వ చేయని పన్నీరును వినియోగించడం వల్ల ఆహార సంబంధిత అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది ఆర్మూర్ పట్టణంలోని విజయ పబ్లిక్ స్కూల్ సమీపంలోని ఓ పాల కేంద్రం నుంచి పన్నీరు కొనుగోలు చేసిన కుటుంబంలోని చిన్నారి తీవ్ర అనారోగ్యానికి గురైనట్లు స్థానికంగా సమాచారం అందింది చిన్నారికి హైదరాబాదులో వైద్యం అందించి కోలుకునేలా చేసినట్లు ఆ కుటుంబానికి సన్నిహితులైన బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పూల నరేందర్ వెల్లడించినట్లు సమాచారం అయితే చిన్నారి అనారోగ్యానికి పన్నీర్ కారణమని నిర్ధారించే వైద్య నివేదిక లేదా అధికారిక సమాచారం అందుబాటులో లేదు ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరముంది.

ఆర్మూర్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పాల విక్రయ కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు లై సెన్సులు పాల నిల్వ విధానం పరిశుభ్రత పాలతో పాటు పన్నీర్. వంటి ఉత్పత్తుల నాణ్యతను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు నిబంధనలు ఉల్లంగించినట్లు తెలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు అలాగే వినియోగదారులు కొనుగోలు. చేసే పాల నాణ్యత పై అనుమానం వచ్చినప్పుడు సంబంధిత ఆహార భద్రత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు ప్రజలకు నాణ్యమైన పాలు ఆహార పదార్థాలు అందేలా అధికారులు నిరంతర పర్య వేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## భవానీమాత ఆలయ నిర్మాణానికి

# జీఎంఆర్ రూ.లక్ష విరాళం

### - అమ్మవారిని దర్శించుకుని ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం

సిర్గాపూర్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 24 : భక్తి భావంతో పాటు సామాజిక సేవలోనూ తనవంతు సహకారం అందిస్తూ జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుఱ్ఱపు మచ్చేందర్ ముందుకు వచ్చారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం సర్పంచ్ తండలో నిర్మిస్తున్న భవానీమాత ఆలయానికి రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గుఱ్ఱపు మచ్చేందర్ భవానీమాత ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ నిర్మాణ పనులకు తోడ్పాటుగా రూ. 1,00,000 విరాళం ప్రకటించారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి, ప్రజల విశ్వాసాలకు గౌరవం ఇస్తూ తనవంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావడంపై సర్పంచ్ తండవాసులు గుఱ్ఱపు మచ్చేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సహకారం ఆలయ నిర్మాణానికి తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బసవరాజు పటేల్‌తో పాటు జాదవ్ రవి, జాదవ్ సంతోష్, రాథోడ్ బాన్సిరామ్, రాథోడ్ రమేష్, రాథోడ్ రవి, జాదవ్ దశరథ్, జాదవ్ రాజు, ఎన్. సాయిరామ్, జాదవ్ రాహుల్, రాథోడ్ విజయ్, వెంకట్, జాదవ్ హరి, రామరావు, రాథోడ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తాగునీటి సంక్షోభంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల హెచ్చరిక

మహాదేవపూర్ అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర) హైదరాబాద్‌లో తాగునీటి సంక్షోభాన్ని నివారించేందుకు కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి వెంటనే గోదావరి జలాలను ఎత్తిపోయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే హైదరాబాద్ ప్రజలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్‌హౌస్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కె.పి. వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సందర్శించారు. గోదావరి జలాలు పెద్ద మొత్తంలో దిగువకు ప్రవహిస్తూ సముద్రంలో కలుస్తున్నప్పటికీ, హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం వాటిని వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతోందని వారు ఆరోపించారు. జూన్ నుంచి ఇప్పటివరకు సుమారు 750 టీఎంసీలకు పైగా గోదావరి జలాలు సముద్రంలో కలిశాయని నేతలు పేర్కొన్నారు.

ప్రజలకు నీటి కష్టాలు.. ప్రభుత్వానికి పట్టదా?

కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, నీటి సంక్షోభాన్ని పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ మాట్లాడుతూ, జూలైలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ప్రాంతాన్ని సందర్శించి గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి వెళ్తున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తుచేశారు. ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్తులో తలెత్తే నీటి సమస్యలపై అప్పుడే హెచ్చరించినట్లు తెలిపారు.

మూడు రోజులకు ఒకసారి కూడా సరిగ్గా రావడం లేదు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని తన నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల్లో ప్రజలు నీటి సరఫరా సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయని వాటర్ బోర్డు అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ముందస్తుగా జలాశయాల్లో తగినంత నీటిని నిల్వ చేసుకుని ఉంటే హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లోనూ ప్రస్తుత పరిస్థితిని నివారించవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కరువు పరిస్థితులకు కారణమవుతోందని ఆరోపించారు.

మేడిగడ్డపై చర్యలేవీ?

ఎమ్మెల్యే డి. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లను లక్ష్యంగా చేసుకుని పేలుడు ఘటన జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని విమర్శించారు. .

కాళేశ్వరం నీటిని వినియోగించుకోవాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల ప్రశ్నలను పక్కదారి పట్టించే రాజకీయాలతో తప్పించుకోలేరని విమర్శించారు. విలువైన గోదావరి జలాలు సముద్రంలో కలుస్తుండగా, హైదరాబాద్ తాగునీటి సంక్షోభం దిశగా వెళ్లడం ఆందోళనకరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయి ప్రజలకు తాగునీటి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

# బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయాలి

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ బిజెపి పట్టణ శాఖ పట్టణ అధ్యక్షులు మందుల బాలు గారి అధ్యక్షతన పట్టణ కార్యవర్గ సమావేశం.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి గారు పాల్గొని బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం గురించి మరియు కార్యకర్త నిర్మాణ మరియు మన ప్రధాని గారు చేస్తున్న దేశ అభివృద్ధి నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని మరియు ఆర్మూర్ పట్టణంలో ప్రతి బూతులో కార్యకర్తలు ఛాయ్ పై చర్చ మరియు స్ట్రీట్ కార్నర్ మీటింగ్లు నిర్వహించి ఆర్మూర్ టౌన్ లో పార్టీ నీ బలపరచాలని దిశానిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచెట్టి గంగాధర్ మరియు రాష్ట్ర బిజెపి కిషన్ మోర్చా అధికార ప్రతినిధి కలిగొట గంగాధర్, రాష్ట్ర




ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి వంగ వివేకానంద్ రాష్ట్ర రెడ్ క్రాస్ కౌన్సిల్ మెంబర్ జేమ్స్ అనిల్ గారు మరియు బిజెపి రాష్ట్ర ఏసీ మోర్చా అధికార ప్రతినిధి దశరథ్ గారు బిజెపి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు తిరుపతిరెడ్డి గారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్కం వేణు బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రంగన్న బిజెపి జిల్లా ఏసి మోర్చా ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్ బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కలిగొట ప్రశాంత్ ఆర్మూర్ టౌన్ కౌన్సిలర్లు యాదాద్రి భాస్కర్ కాందేశ్ ప్రశాంత్ శ్రవణ్ గౌడ్ రాజు దొండి ఈశ్వర్ పోచంపాడు శ్రీనివాస్. బొల్లం అరుణ్ పాన్ శ్రీనివాస్. ఓబీసీ మోర్చా అధ్యక్షులు మిరియల్కర్ కిరణ్ ప్రధాన కార్యదర్శి రేగుళ్ల శ్రీనివాస్ గుజరాతి దినేష్ పోహార్ నవీన్ కిషన్ మోర్చా అధ్యక్షులు శేషగిరి లింగం బీజేవైఎం అధ్యక్షులు మోసంపల్లి ఉదయ్ గౌడ్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంద్రశేఖర్ సీనియర్ నాయకులు షికారి శ్రీనివాస్ మీసాల రాజేశ్వర్ కరణం కృష్ణ గౌడ్ తేలు వడ్డెన్న చిట్టి బాజన్న మోహన్ రెడ్డి దొండి నిఖిల్ శ్రీధర్ మనిష్ పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీరు లేక వరి పొలం ఎండిపోయి నష్ట పోయిన రైతుకు భరోసా ఇవ్వాలి



భూపాలపల్లి అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర ) సింగరేణి ఓపెన్‌కాస్ట్-3 ప్రభావిత గ్రామాల్లో తాగునీరు, సాగునీటి సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓసీ-3లో సుమారు 345 అడుగుల లోతు వరకు తవ్వకాలు చేపట్టడం వల్ల భూగర్భ జలాలపై ప్రభావం పడుతోందని, దీంతో గ్రామాల్లోని బోర్లు, వ్యవసాయ బావులు, చెరువుల్లో నీటి లభ్యత తగ్గుతోందని పరశు రాంపల్లి సర్పంచ్ ఉడత సాంబయ్య యాదవ్, నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి--ధనుంజయ యాదవ్ పేర్కొన్నారు. ఓపెన్‌కాస్ట్ తవ్వకాల ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, నిరంతరం నీటిని అందించే బోరుబావుల నుంచి సైతం నీరు సరిగా రాక పంట పొలాలు ఎండిపోతున్నాయని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నీరు అందించిన బోర్లు, బావుల్లో ప్రస్తుతం ఆశించిన స్థాయిలో నీరు లభించడం లేదని తెలిపారు. చెరువుల్లోనూ నీటి నిల్వలు తగ్గడంతో వ్యవసాయానికి అవసరమైన నీటిని అందించుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడులు వృథా అవుతాయనే ఆందోళన రైతుల్లో నెలకొందని పేర్కొన్నారు. సాగునీటి సమస్యతో పాటు గ్రామాల్లో తాగునీటి అవసరాలు తీర్చుకోవడం కూడా సవాలుగా మారుతోందని సర్పంచులు తెలిపారు. బోర్లలో నీటి లభ్యత తగ్గడంతో ప్రజలు తాగునీటి కోసం ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఓపెన్‌కాస్ట్ కార్యకలాపాల ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూగర్భ జలాల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఓసీ-3 ప్రభావిత గ్రామాల్లోని బోర్లు, బావులు, చెరువుల నీటి మట్టాలను అధికారులు పరిశీలించాలని సర్పంచులు కోరారు. తాగునీరు, సాగునీటి సమస్యల పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం, సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఓపెన్‌కాస్ట్ తవ్వకాల ప్రభావంతో రైతులు నష్టపోకుండా, పంట పొలాలు ఎండిపోకుండా, గ్రామస్థులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలని వారు డిమాండ్ చేశారు.

# జనగణనలో బీసీ కాలమ్ చేర్చాలి

**- మూడు డిక్లరేషన్లను అమలు చేయాలి: బీఎల్ఎఫ్ నాయకులు**



బెల్లంపల్లి అక్టోబర్ 24 విజన్ ఆంధ్ర: కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో బీసీ కాలమ్ చేర్చి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మూడు డిక్లరేషన్లను అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. నవంబర్ 1న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే బీఎల్ఎఫ్ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం బెల్లంపల్లిలోని ఎంసీపీఐ(యూ) కార్యాలయంలో పసులేటి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సంకె రవి, సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బీసీ కాలమ్ లేకపోవడంతో ఆ వర్గం జనాభా, ఆర్థిక, సామాజిక, రాజకీయ వివరాలు పూర్తిస్థాయిలో నమోదు కావడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రైతు, బీసీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లను అమలు చేయాలని కోరారు. ఈ అంశాలపై ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సంస్థల ప్రతినిధులు, నాయకులు, మేధావులు హాజరుకావాలని కోరారు.

సమావేశంలో కన్నూరి సమ్మయ్య, తోగరి రాహుల్, జెంజర్ల శేఖర్, శంభోజి రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీఓపై దుర్భాషలపై.. మున్సిపల్ సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన




బెల్లంపల్లి, అక్టోబర్ 24 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో విధి నిర్వహణలో ఉన్న టీపీఓ పై మాజీ కౌన్సిలర్ తాండ రామకృష్ణ అనుచితంగా వ్యవహరించి దుర్భాషలాడిన ఘటనను నిరసిస్తూ మున్సిపల్ సిబ్బంది శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

మున్సిపల్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 23న తాండ రామకృష్ణ మున్సిపల్ కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగానికి వచ్చి రోడ్డు వెడల్పునకు సంబంధించిన ఆర్‌టీపీ ధ్రువపత్రం ఇవ్వాలని టీపీఓను కోరారు. సంబంధిత సమాచారాన్ని నిబంధనల ప్రకారం సమర్పించాలని, సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తే పరిశీలించి అందుబాటులో ఉన్న సమాచారాన్ని అందిస్తామని టీపీఓ వివరించినట్లు తెలిపారు.

అయితే ఈ విషయంపై రామకృష్ణ అసహనం వ్యక్తం చేస్తూ టీపీఓతో అనుచితంగా మాట్లాడి దుర్భాషలాడినట్లు సిబ్బంది ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులతో గౌరవంగా వ్యవహరించాలని, ఏవైనా సమస్యలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించారు.

ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించేలా వ్యవహరించడం సరికాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరారు. టీపీఓకు సంఘీభావంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉద్యోగులకు రక్షణ, సహకారం అందించాలని కోరారు.

మున్సిపల్ కార్యాలయంలో సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా సిబ్బంది విధులు కొనసాగిస్తారని కమిషనర్ తెలిపారు.

# పిల్లలను పత్తి చేలలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తాం

**- పత్తి చేల బాట పట్టిన 86 మంది విద్యార్థులకు విముక్తి**

**- మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి.**

**- తెలకపల్లి ఎస్సై రమేష్**

నాగర్ కర్నూల్ , జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): అక్టోబర్ 24

తెలకపల్లి మండల కేంద్రంలోని లింగాల - తెలకపల్లి రహదారిలో గల పశువుల సంత సమీపంలో పత్తి చేలకు తరలి వెళ్తున్న బాల కార్మికులకు విముక్తి కల్పించారు. వివరాల్లోకి వెళితే ఇటీవల దసరా సెలవులు ఉండడంతో పాఠశాలకు వెళ్లే పిల్లలతో పత్తి చేల బాట పట్టారు. పాఠశాలలు పునర్ ప్రారంభం కావడంతో పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా పత్తి చేలకు వెళ్తున్నారు. ఇట్టి విషయం కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇట్టి విషయాన్ని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ దృష్టికి తీసుకు వెళ్లడంతో శనివారం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, మరియు విద్యాశాఖ, చైల్డ్ హెల్ప్ లైన్1098, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పత్తి చేలకు తరలి వెళ్తున్న 86 బాల కార్మికులకు నిలుపుదల చేసి



వారిని తిరిగి పాఠశాలలకు పంపించడం జరిగింది. కొల్లాపూర్ , మల్ల చింతలపల్లి , నార్లాపూర్, సాతాపూర్ , పెద్ద కార్పవుల , మరికల్, రాయిపాకుల, ఆలేరు, బొప్పల్లి, గౌ రెడ్డి పల్లి, పెద్దకొత్తపల్లి, తదితర గ్రామాల నుండి నిత్యం పత్తి చేలకు వివిధ వాహనాలలో తరలి వెళ్తున్నారు. వారికి విముక్తి కల్పించి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు, వాహన డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలను పత్తి చేలకు తీసుకువెళ్లే డ్రైవర్ల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పాఠశాలలో చదివే పిల్లల్లో పత్తి చేలకు వెళ్ళరాదని రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలంటే ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి హాజరుకావాలని సూచించారు. తెలకపల్లి ఎస్సై రమేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను పనులకు తరలించరాదని , కెపాసిటీ అధికంగా ప్రజల తరలిస్తే వాహనాలు సీజ్ చేస్తామని , హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ నుండి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, డిసిపియు యూనిట్ డిసిపిఒ శ్రీశైలం, గౌ రెడ్డి పల్లి జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం శివ ప్రసాద్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 యశ్వంత్, తెలకపల్లి ఎస్సై రమేష్, ఏఎస్ఐ శంకర్ రెడ్డి, కానిస్టేబులు శ్రీను నాగరాజు, మరియు కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కోఆర్డినేటర్లు జాకీర్ హుస్సేన్ శ్రీనివాసులు, సోషల్ వర్కర్ శివుడు, సి ఆర్ పి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.




# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కిషోర్‌కు సన్మానం

లింగాల ఘనపురం అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జనగామ జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 26న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి సంబంధించిన వినతిని లింగాల ఘనపురం మండల పోలీసులకు అందజేసి, పంచాయతీ సిబ్బంది పాల్గొనేందుకు అనుమతి కోరారు.

ఈ సందర్భంగా లింగాల ఘనపురం మండలానికి నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కిషోర్‌ను యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు.

మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 79 మంది పీఆంఓ సిబ్బంది, 28 మంది నాన్-పీఆంఓ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ నాయకులు ప్రస్తావించారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ.30,000 చెల్లించాలని, పీఆర్సీలో గుర్తింపు కల్పించాలని, డీఏ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే జీఓ నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని, కార్మికుల అక్రమ తొలగింపులను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 26న నిర్వహించే రాష్ట్రవ్యాప్త చలో హైదరాబాద్ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది భాగస్వాములు కావాలని యూనియన్ పిలుపునిచ్చింది.

# మొగిలి గ్రామంలో పారిశుద్ధ్య పనులు

తానూర్ :అక్టోబర్ 24:విజన్ ఆంధ్ర :తానూర్ మండలం లోని మొగళి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పంచాయతీ సెక్రటరీ దత్తారెడ్డి, సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉష దర్శన్ యాదవ్ పాల్గొని పారిశుద్ధ్య పనులకు సహకరించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పరిసరాల స్వచ్ఛతను కాపాడటం, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.



# సింగరేణి ఎన్నికల్లో పోటీకి టీ.ఎన్.టి.యు.సి. నిర్ణయం

## కార్మికుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

,బెల్లంపల్లి అక్టోబరు 24 విజన్ ఆంధ్ర: రాబోయే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టీ.ఎన్.టి.యు.సి. తరఫున పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఎస్సీ ఎల్‌యూ టీ.ఎన్.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి టి. మణిరామ్ సింగ్ తెలిపారు.

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, జోత్స్న, టీ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె. బోస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

సింగరేణి పరిరక్షణ, కొత్త గనుల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాలు, సొంతింటి పథకం, మారుపేర్ల సమస్య, 12వ వేతన ఒప్పందానికి సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం త్వరలో వివిధ ప్రాంతాల్లో కార్మిక బాట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



సమావేశంలో ఏబీఎన్ మోహన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ, ఎస్సీ ఎల్‌యూ ఉపాధ్యక్షుడు బొల్లు మల్లయ్య, టీ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ఆర్గనైజర్ కొండి శ్రీనివాస్, పెద్దపల్లి పార్లమెంట్ ప్రచార కార్యదర్శి గజ్జె దుర్గయ్య, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు మధునయ్య, దండె సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్య ఎరువులతోనే భూసార పరిరక్షణ

## - ఏఎంసీ చైర్మన్ ఐలాపురం కనకయ్య

దౌల్తాబాద్,అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర): సమతుల్య ఎరువుల వినియోగంతోనే సాగుభూమి సారాన్ని కాపాడుకోవచ్చని ఏఎంసీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్ అన్నారు. ముబారస్పూర్ రైతు వేదికలో నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రసాయన ఎరువులపై ఆధారపడకుండా జీవ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులను వినియోగించి భూసారాన్ని పెంచుకోవాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగును పెంచి లాభాలు పొందాలన్నారు. యాసంగి పొద్దుతిరుగుడు పంట కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సబ్సిడీపై అందించే పొద్దుతిరుగుడు, మొక్కజొన్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని, మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని సూచించారు. సాగు చేసిన పంటలను వ్యవసాయ శాఖ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు



చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో సాయికిరణ్, సర్పంచి కానుగుల విజయ స్వామి, ఏఈవోలు భార్గవి, అభిలాష్, రైతన్న, రైతులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎంజీఈ వైద్యులపై నిర్బంధాలను ఖండించాలి

## న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి: ఓపిడిఆర్

బెల్లంపల్లి, అక్టోబర్ 24 విజన్ ఆంధ్ర :ఎఫ్ఎంజీఈ వైద్యుల ఆందోళన సందర్భంగా నిరసనకారులను అదుపులోకి తీసుకోవడాన్ని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపిడిఆర్) తెలంగాణ ఖండించింది. వైద్యుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కరించాలని సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జతిన్ కుమార్, ప్రధాన కార్యదర్శి డి. విజేందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబాల మహేందర్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా అంబాల మహేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంటర్న్‌షిప్ చేస్తున్న విదేశీ వైద్య పట్టభద్రులకు భారతీయ ఎంబీబీఎస్ ఇంటర్న్లతో సమానంగా నెలకు రూ.29,792 ఉపకార వేతనం చెల్లించాలని కోరారు. జనవరి 2026 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

శాంతియుతంగా నిరసన తెలిపే వైద్యులను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధమని పేర్కొన్నారు. పోలీసు చర్యలతో ఆందోళనలను అణచివేయకుండా, వైద్యులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు. ఎఫ్ఎంజీఈ వైద్యుల డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు వేగవంతం చేయాలి

## - గడపగడపకు వెళ్లి ఓటరు నమోదుపై అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకులు

లింగాల గణపురం అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నల్లగొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు నెల్లుట్ల గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నర్సింగ రామకృష్ణ అధ్యక్షతన, ఎన్నికల కోఆర్డినేటర్ నర్సింగ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాచర్ల మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరుతూ నాయకులు గడపగడపకు వెళ్లి అవగాహన కల్పించారు. వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈ. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఎల్ఏలు కుర్రెముల రమేష్, జగ్గం ఆనంద్, జగ్గం అశోక్, కొంద్ర ప్రవీణ్, కొంద్ర యోనా, జెగ్గం కుమార్, జెగ్గం శాంతయ్య, నర్సింగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు – నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలో ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కల్లీ కిషోర్ ను నెల్లుట్ల గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నర్సింగ రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డు సభ్యులు బత్తిని వేణు గౌడ్, గొరిగె సందీప్, నల్ల అజయ్, నల్ల విల్సన్, బొజ్జం సునీత ప్రభాకర్,మాజీ వీుజ మోటే వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ ఎల్లస్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెగ్గం ఆనంద్, యేనగందుల భాస్కర్, చిట్ల తిరుమల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విట్టోలితండాలో చెత్తబుట్టల పంపిణీ



ముధోల్: 24అక్టోబర్:విజన్ ఆంధ్ర :మండలంలోని విట్టోలి తండా గ్రామంలో చెత్తబుట్టలను సర్పంచ్ జయశ్రీ కాంతారావు ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన చెత్తబుట్టలో తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి చెత్త బండిలో చెత్తను వేయాలని కోరారు. ప్రతి ఒక్కరుపరిసరాలనుపరిశుభ్రంగాఉ ంచుకోవాలన్నారు. చెత్త సేకరణ వాటి నిర్వహణపై గ్రామస్తులకు ఎంపీడీవో లవకుమార్ అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావం వల్ల నీటిని పొదుపుగా ఉపయోగించాల న్నారు. ఇంకుడు గుంతలను ఏర్పా టు చేసుకోవాలని సూచించారు. అనంతరం స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్ ఎంపీవో శివకుమార్, విట్టోలి తండా సర్పంచ్ జయశ్రీ కాంతారావు, పంచాయతీ కార్యదర్శి సాహెబ్ రావు , గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు కోజాగారి పౌర్ణమి

మహాదేవపూర్ అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వర గ్రామంలోని శ్రీ దక్షిణ కాశీలో ప్రసిద్ధిగాంచిన మహా పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆది ముక్తీశ్వర స్వామి ఆలయం ( బాలాలయం) నందు నేడు ఆదివారం రోజున కోజాగారి పౌర్ణమి సందర్భంగా రాత్రి 10 గంటలకు భజన అనంతరం రాత్రి 11.30 నిమిషాల నుండి కౌముది పూజా నిర్వహించబడును కావున భక్తులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అధికారులు అందరు సకాలంలో విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించ గలరని కాళేశ్వర ఆలయ చైర్మెన్, కార్యనిర్వహణాధికారి తెలియచేసారు .

# గజ్వేల్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

- 14 మందికి జైలు, 10 మందికి లక్ష రూపాయిల జరిమానా
- మద్యం సేవించి వాహనం నడిపితే తీవ్ర చర్యలు
- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి. సత్యనారాయణ




గజ్వేల్, 24 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ట్రాఫిక్ పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మరియు ప్రయాణికుల భద్రతను కాపాడేందుకు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడిన కేసులకు సంబంధించి గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి. సత్యనారాయణ కీలక వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ శనివారం రోజున గజ్వేల్‌లోని ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో డ్రంకెన్ డ్రైవింగ్‌కు సంబంధించిన మొత్తం 24 కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయన్నారు. ఈ కేసుల్లో న్యాయస్థానం విధించిన శిక్షల వివరాలు మొత్తం 10 మందికి రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) జరిమానా విధించబడిందన్నారు. నిందితుల నేతృత్వాన్ని బట్టి మొత్తం 14 మందికి వివిధ రోజుల చొప్పున జైలు శిక్ష ఖరారైందన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగే తీవ్ర ప్రమాదం ఉందన్నారు. ఇది మీ ప్రాణాలకే కాకుండా రోడ్డుపై వెళ్లే ఇతర నిరపరాధుల ప్రాణాలకు కూడా ముప్పు తెస్తుంది అని హెచ్చరించారు. కావున వాహనదారులు ఎవరూ కూడా మద్యం సేవించి డ్రైవ్ చేయకూడదని, ఒకవేళ పార్టీలు లేదా అత్యవసర ప్రయాణాల సమయంలో మద్యం సేవించాల్సి వస్తే. ప్రత్యామ్నాయంగా క్యాబ్స్ లేదా ఇతర సురక్షిత రవాణా మార్గాలను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# కేసుల బారిన పడకుండా, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారం సులువు

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి తాడూరు మహతి వైష్ణవి.




భూపాలపల్లి అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర ) వ్యక్తిగత రాగద్వేషాలు కలిగి ఉండడం, ప్రతీకార చర్యలకు పూనుకోవడం, కేసుల బారిన పడటం వ్యర్థమని, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం ఉత్తమమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి తాడూరు మహతి వైష్ణవి తెలిపారు. ట్రైనింగ్ పొందిన మీడియేటర్స్, కమ్యూనిటీ మీడియేటర్స్ మరియు పారా లీగల్ వాలంటీర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేసుల్లో చిక్కి ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగడం వల్ల జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించాలని, మధ్యవర్తిత్వం ద్వారా కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం మంచిదనే విషయాన్ని అందరికి అవగాహనా కల్పించాలని సూచించారు. చిన్న పిల్లల సురక్షిత బాల్యం కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న అవేర్నెస్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని, వారిని పరిరక్షించడం మన బాధ్యత అని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ పొందిన మీడియేటర్స్ పి.ఆనంద రావు, కనపర్తి కవిత, ఎస్.రవీందర్, మంగళపల్లి రాజ్ కుమార్, ఇందరపు శివకుమార్, ఎల్.విష్ణు, ఏ.రవికుమార్, అంబాలా ఆనందం, రాజమౌళి, రాజ్ కిరణ్, పారా లీగల్ వాలంటీర్లు శ్రీనివాస్, రజని, సందీప్ రాజ్, కిరణ్, అంజయ్య, లక్ష్మి నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగం రైతులకు ఎంతో ప్రయోజనకరం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర ) నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండల రైతు వేదికలో సీఎస్ఆర్ నిధులతో అందజేసిన వ్యవసాయ డ్రోన్ పరికరాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగం ద్వారా తక్కువ సమయంలో, తక్కువ నీటితో పంటలకు మందులు, ఎరువులను సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చని తెలిపారు. అలాగే రైతులు నేరుగా పురుగుమందులతో సంబంధం లేకుండా పిచికారీ చేసుకునే అవకాశం ఉండటంతో ఆరోగ్యపరమైన ఇబ్బందులను కూడా తగ్గించవచ్చని చెప్పారు. ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో విస్తృతంగా వినియోగించుకోవడం ద్వారా రైతులకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆపరేటివ్ అధికారి, పీఏసీఎస్ చైర్మన్,



డైరెక్టర్లు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికారం సాధించాలంటే గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు తప్పనిసరి

**-- రవి పటేల్ పిలుపు, నవంబర్ 6లోపు ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు చేసుకోవాలి.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత, రాజ్యాధికారం దక్కాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు చేసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (౧ర్రా) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు నవంబర్ 6తో ముగియనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

గతంలో ఓటు వేసినవారు కూడా మళ్లీ నమోదు చేసుకోవాలి!గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నామని, మళ్లీ నమోదు చేసుకోవాలా? అనే సందేహం చాలామందిలో ఉందని రవి పటేల్ పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లు ప్రస్తుత ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో నిర్ధారించుకోవాలని, ఎన్నికల అధికారుల నిబంధనల ప్రకారం అవసరమైతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులు సంబంధిత ధ్రువపత్రాలతో ఓటరు నమోదుకు ముందుకు రావాలని కోరారు.




భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో టీఆర్పీ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని, గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్, మార్కుల మెమో తదితర అవసరమైన పత్రాలతో వారిని సంప్రదిస్తే నమోదు ప్రక్రియలో సహకరిస్తారని తెలిపారు. ఒక్క ఓటు కూడా వృథా కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఓట్లు మనవి.. అధికారం మాత్రం అగ్రకులాలకేనా?రాష్ట్రవ్యాప్తంగా బీసీ రాజ్యాధికార ఉద్యమం బలంగా సాగుతున్న తరుణంలో, ప్రధాన రాజకీయ పార్టీలు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. అగ్రకులాలకు చెందిన నాయకులకు అవకాశాలు కల్పిస్తూ, జనాభాలో గణనీయమైన వాటా కలిగిన బీసీలకు రాజకీయ అధికారంలో తగిన భాగస్వామ్యం కల్పించకపోవడం అన్యాయమని విమర్శించారు. బీసీల ఓటు బీసీల రాజకీయ ఎదుగుదలకు బలమైన ఆయుధం కావాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గ్రాడ్యుయేట్లు పెద్ద సంఖ్యలో ఓటర్లుగా నమోదు చేసుకొని, తమ సామాజిక వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు పెరిగితేనే మన గొంతు రాజకీయ వ్యవస్థకు బలంగా వినిపిస్తుందని, ప్రజాస్వామ్యంలో మన హక్కులను సాధించుకునే అవకాశం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీ రాజ్యాధికార సాధన కోసం పార్టీ నిరంతరం పోరాడుతోందని తెలిపారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్పీ బీసీ అభ్యర్థిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే కృషి చేయాలని కోరారు. కావున భూపాలపల్లి నియోజకవర్గంలోని అర్హులైన గ్రాడ్యుయేట్లు నవంబర్ 6లోపు ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకొని, బీసీ రాజ్యాధికార ఉద్యమానికి అండగా నిలవాలని రవి పటేల్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, మోటపోతుల సమ్మయ్య, సురేందర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విట్టోలి తండాలో భూమి పూజ చేసి చందాపూర్ శివారు సర్వే ప్రారంభం



ముధోల్, అక్టోబర్ 24: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని విట్టోలి తండా గ్రామపంచాయతీ పరిధిలో చందాపూర్ శివారు భూముల సర్వేను రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ జై శ్రీకాంత్ రావు రాథోడ్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి సర్వే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సరస్వతి, కరేగావ్ సర్పంచ్ నారాయణ, విట్టోలి తండా గ్రామపంచాయతీ కార్యదర్శి సాహెబ్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ, చందాపూర్ శివారు భూముల సర్వే మూడు రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. సర్వే ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గ్రామస్తులందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని సర్వే ప్రారంభానికి సహకరించారు.

# రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ వైద్య సహాయం

**అందించి ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహత్ పథకం ద్వారా అర్హులైన బాధితులకు రూ. 1.50 లక్షల వరకు ఉచిత వైద్యం అందించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు.**

భూపాలపల్లి అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర ) హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్, రవాణా, పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పోలీసుల ధ్రువీకరణ పొందిన అర్హులైన బాధితులకు ప్రమాదం జరిగిన తేదీ నుంచి గరిష్ఠంగా ఏడు రోజుల పాటు ఉచిత చికిత్స అందుతుందని తెలిపారు. ప్రమాద వివరాల ధ్రువీకరణకు పోలీసులకు 24 గంటల గడువు ఉంటుందని, టీఎంఎస్ 2.0, ఈడీఏఆర్ వ్యవస్థల ద్వారా బాధితుల వివరాలను అనుసంధానం చేస్తారని పేర్కొన్నారు. 112 అత్యవసర సేవల ద్వారా తక్షణ వైద్య సహాయం అందించడంతో పాటు ఆసుపత్రులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పీఎం రహత్ పథకం అమలు విధానంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సమగ్ర శిక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల వివరాల నమోదు, పథకం మార్గదర్శకాలు, శాఖల మధ్య సమన్వయంపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో పథకం అమలులో ఎలాంటి లోపాలు లేకుండా, రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, రవాణా, పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట, నార్సింగి మండలాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి...

## మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి

చేగుంట అక్టోబర్ 25 విజన్ ఆంధ్ర : దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని మెదక్ జిల్లాకు చెందిన చేగుంట, నార్సింగి మండలాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ఆయా మండలాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను కోరారు.

ఈ మేరకు రెండు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే, ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వివిధ శాఖల అధికారుల సమక్షంలో గ్రామాల వారీగా అభివృద్ధి అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశాలపై చర్చించారు.



ఈ సందర్భంగా గ్రామపంచాయతీ భవనాలు, మహిళా సమాఖ్య భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణంతో పాటు సీసీ రోడ్లు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే, చేగుంట, నార్సింగి మండలాల్లో కలెక్టర్ స్వయంగా పర్యటించి క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

ఎమ్మెల్యే విజ్ఞప్తిపై కలెక్టర్ ప్రతిమా సింగ్ సానుకూలంగా స్పందిస్తూ, రెండు మండలాల్లోని సమస్యలు, అభివృద్ధి అవసరాలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

చేగుంట, నార్సింగి మండలాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధుల మంజూరుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో చేగుంట, నార్సింగి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# సమావేశాల్లో చర్చలే తప్ప పరిష్కారం శూన్యం

- ప్రజా సమస్యలపై స్పందించని అధికారులపై తీవ్ర అసంతృప్తి
- రైతులకు నిరంతర నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి
- పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి
- తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు డిమాండ్

గజ్వేల్ నియోజకవర్గం, 24 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) :సిద్దిపేట జిల్లా, గజ్వేల్ నియోజకవర్గం, జగదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సమీక్ష సమావేశంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పలు ప్రజా సమస్యలతో పాటు మండలంలోని సర్పంచులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై గ్రామ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశాల్లో కేవలం చర్చించడమే తప్ప, ఆచరణలో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తిమ్మాపూర్ గ్రామంలో రైతులు తీవ్ర విద్యుత్ సమస్యలతో అల్లాడుతున్నారని, వ్యవసాయానికి సరైన విద్యుత్ సరఫరా లేక పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సర్పంచులు తమ సొంత నిధులతో గ్రామాభివృద్ధి పనులు చేపట్టారని, అయితే వాటికి సంబంధించిన బిల్లులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, ఈ అంశంపై మండల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని పట్టుబట్టారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరియు రైతుల సంక్షేమానికి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు.

# ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో గర్భిణి మృతి..

- సమగ్ర విచారణ జరిపించి, రూ.50 లక్షల ఆర్థిక సాయం అందించాలి
- ఐద్వా డిమాండ్




ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర) : ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో గర్భిణీ మహిళ బోర్కర్ సునీత (32) మృతి చెందడంపై సమగ్ర విచారణ జరిపించాలని, వైద్యుల నిర్లక్ష్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. ఉట్నూర్ మండలం పాత ఉట్నూర్‌కు చెందిన బోర్కర్ సునీతకు 7 నెలల గర్భం కాగా, బీపీ ఎక్కువగా ఉండటంతో ఈ నెల 21న వైద్య పరీక్షల నిమిత్తం రిమ్స్ ఆసుపత్రిలో చేరారు. రెండో కాన్పులో కవల పిల్లలకు జన్మనివ్వాల్సిన ఆమె, చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసులోనే సునీత మృతి చెందడంతో ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.
సునీతకు రిమ్స్‌లో అందించిన వైద్య చికిత్సపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరపాలని, చికిత్సకు సంబంధించిన పూర్తి వైద్య రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని నాయకులు కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల ఆర్థిక సాయం అందజేయడంతో పాటు, మృతురాలి భర్తకు రిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చికిత్సలో ఏవైనా నిర్లక్ష్యాలు జరిగి ఉంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఆర్. మంజుల, జిల్లా కమిటీ సభ్యులు గంగాసాగర్, పుల్ల స్వరాధ డిమాండ్ చేశారు.

# కొమురం భీం 86వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

- జోడేఘాట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గాదిగూడ, అక్టోబర్ 24(విజన్ ఆంధ్ర ): మండలంలోని లోకారి–కె గ్రామంలో ఉన్న కొమురం భీం కేంద్రంలో ఆదివాసీ నాయకులు కొమురం భీం 86వ వర్ధంతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల సాధన కోసం జల్--జంగల్--జమీన్ (నీరు--అడవి--భూమి) నినాదంతో పోరాడిన కొమురం భీం సేవలు మరువలేనివని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పాలని పేర్కొన్నారు. 'హలో ఆదివాసీ.. చలో జోడేఘాట్' నినాదంతో నిర్వహించే వర్ధంతి కార్యక్రమానికి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండడి పుష్పలత జాకూ, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోర్ సంతోష్, ఆసిఫాబాద్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్, జిల్లా నాయకుడు కనక ప్రభాకర్, గాదిగూడ తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి పెందోర్ మధు, మండల అధ్యక్షుడు మారప గంగారాం, మండల ప్రధాన కార్యదర్శి కోవ మహేష్, టీజీఎస్ నాయకులు కుమ్ర భీంరావ్, మాదావి నటరాజ్, పార్చకి హరిదాస్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



# నవంబర్ 1న ఆదిలాబాద్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక..

## 'రైతు గర్జన' విజయవంతం చేయాలి: మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర): జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో నవంబర్ 1న భారీ స్థాయిలో 'రైతు గర్జన' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి జోగు రామన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు.
ఆదిలాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రామ, పట్టణ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రైతు గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వంపై, సీఎం వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా జోగు రామన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎల్నినో ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు




పడుతున్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు పంటలు వేయవద్దని పలుమార్లు మాట్లాడటం రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీయడమేనని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో మేడిగడ్డ ప్రాజెక్టులు నిండి చెక్‌డ్యామ్‌లలో నీరు నిల్వ ఉంటే, రైతులు పంటలు పండిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే అక్కసుతోనే సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

స్థానిక ఎమ్మెల్యేపై ప్రశ్నలు

స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాదయాత్ర చేస్తానని ప్రకటించి రెండుసార్లు విరమించుకున్నారని జోగు రామన్న గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ కాల్‌తోనే ఎమ్మెల్యే పాదయాత్ర ఆగిపోయిందా అని ప్రశ్నించారు. రైతుల పక్షాన నిలవాల్సిన ఎమ్మెల్యే, ప్రభుత్వం తీరును ప్రశ్నించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతులకిబ్బందులు తలెత్తిన ప్రతిసారీ బీఆర్ఎస్ పార్టీ ముందుండి ప్రభుత్వాన్ని నిలదీస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు లింగారెడ్డి, పట్టణ అధ్యక్షులు అజయ్, ఫ్లోర్ లీడర్ వెనుగంటి ప్రకాష్, గంద్రత్ రమేష్, మార్శెట్టి గోవర్ధన్, యాసం నర్సింగరావు, మెట్టు ప్రహ్లాద్, యూసఫ్ అక్బానీ, సాజిత్ ఉద్దీన్, చందాల రాజన్న, దాసరి రమేష్, విజయ్, గణేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ సెల్ దరఖాస్తుల స్వీకరణ.

భూపాలపల్లి అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర ) జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్, జిల్లా కార్యవర్గ సభ్యుల నియామకాలకు సంబంధించి 25-10-2026 (ఆదివారం) ఉదయం 11:00 గంటలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. స్థలం: ఐఎన్‌టీయూసీ (ఐ ఎన్ టీ యు సి ) కార్యాలయం పక్కన ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జయశంకర్ భూపాలపల్లి. ఈ కార్యక్రమానికి ఓబీసీ సెల్ జిల్లా ఇన్‌చార్జి రాజయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ హాజరవుతారు.
కావున, ఓబీసీ సెల్‌లో బాధ్యతలు చేపట్టాలనే ఆసక్తి ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ దరఖాస్తులను సమర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ముఖ్య గమనిక: దరఖాస్తుతో పాటు తప్పనిసరిగా జతచేయాల్సిన పత్రాలు: 1. మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు. 2. గతంలో కాంగ్రెస్ పార్టీలో నిర్వహించిన పదవులకు సంబంధించిన వివరాలు, ఆధార పత్రాల జిరాక్స్ కాపీలు. 3. కాంగ్రెస్ పార్టీలో నిర్వహించిన కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న వివరాలకు సంబంధించిన ఆధార పత్రాల జిరాక్స్ కాపీలు. కావున, ఆసక్తి గల నాయకులు అవసరమైన అన్ని పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరై దరఖాస్తులు సమర్పించాలని కోరుతున్నాము.

# ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

కుకునూరుపల్లి, అక్టోబర్ 24, విజన్ ఆంధ్ర :విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక్ష శ్రీనివాస్ రెడ్డి, పీఎన్ఆర్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్, కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య, సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య లు అన్నారు. శనివారం సాయంత్రం కుకునూరుపల్లి మండల వనరుల కేంద్రంలో మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువు లేని విద్య గమ్యం లేని ప్రయాణం వంటిదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాఠాలు బోధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, దేశభక్తి వంటి లక్షణాలను పెంపొందిస్తారని తెలిపారు. విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. విద్యార్థులు సైతం గురువులను గౌరవిస్తూ, వారు బోధించే మంచి విషయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్




పిస్క అమరేందర్, ముద్దాపూర్ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ కోఆప్షన్ అజీముద్దీన్, నరేష్, ఉప్పల రాజు, చిన్నకిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెన్న శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రమేష్, జానకిరామ్ రెడ్డి, రాజిరెడ్డి, కొండి మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు..

## కాళేశ్వరం ప్రాజెక్టుతోనే హైదరాబాద్‌తో పాటు పరిశ్రమలు, వ్యవసాయానికి నీటి సరఫరా బిఆర్ఎస్ నేతలు.

భూపాలపల్లి అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర ) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రతిష్ఠాత్మక కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంప్‌హౌస్‌లను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద గౌడ్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సందర్శించి పరిశీలించారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరాకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సమకూర్చుకోవడం ప్రజలకు ఆర్థిక భారంగా మారుతోందని అన్నారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరా కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఖాళీ బిందెలతో జలమండలి కార్యాలయం ఎదుట నిరసనలు తెలిపిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలతో కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని తెలిపారు.
కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలతో పాటు పరిశ్రమలకు, వ్యవసాయానికి నీటిని అందించాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం సాగునీరు, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు.
ప్రస్తుతం హైదరాబాద్‌లో తాగునీటి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.
ప్రభుత్వం తన పాలనాపరమైన లోపాలను సరిదిద్దుకోవాల్సింది పోయి, ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేస్తూ ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజల్లో



ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు.
ప్రభుత్వానికి ప్రజల సమస్యలు తెలియజేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం, ఇంటెలిజెన్స్ వ్యవస్థపై కూడా ఉందని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. ప్రతిపక్ష నాయకులపై బెదిరింపులకు దిగడం కాకుండా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్న భర్గవ్ దేశ్‌పాండే..

## .. కాంగ్రెస్ తీరుపై తీవ్ర విమర్శలు

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ ప్రజల ప్రయోజనాలు, తెలంగాణ యువత ఆకాంక్షలు, తన వెంట నిలిచిన కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) లో చేరాలని నిర్ణయించుకున్నట్లు భర్గవ్ దేశ్‌పాండే ప్రకటించారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సమస్యలపై పోరాటం కోసం కేసీఆర్ నాయకత్వంలో పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అక్టోబర్ 24న ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసాన్ని, కేటీఆర్‌తో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.
2006లో ఎన్ఎస్‌యూఐ ద్వారా కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ ప్రయాణం ప్రారంభించిన భర్గవ్, 2014లో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఎన్నికల ఫలితంతో సంబంధం లేకుండా ప్రజల మధ్య పనిచేయడం కొనసాగించానని, 2018లో టికెట్ రాకపోయినా పార్టీ అభ్యర్థి విజయం కోసం పనిచేశానని గుర్తుచేశారు. అయితే 2023లో అభ్యర్థి ఎంపిక సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి ఆర్ఎస్ఎస్ నేపథ్యంపై తాను అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు.



రాహుల్ గాంధీ బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాడుతుంటే అందుకు భిన్నంగా అభ్యర్థిని ఎంపిక చేయడాన్ని ప్రశ్నించానని, తాను లేవనెత్తిన అంశాలపై వివరణ ఇచ్చే అవకాశం కల్పించకుండా 2023 నవంబర్ 25న తనను సస్పెండ్ చేయడం బాధ కలిగించిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై తనకు వ్యక్తిగత గౌరవం ఎప్పటికీ ఉంటుందని, తన అభ్యంతరాలు రాష్ట్ర నాయకత్వం అనుసరించిన విధానాలపైనేనని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై భర్గవ్ దేశ్‌పాండే పలు ప్రశ్నలు సంధించారు. హైడ్రా కూల్చివేతలతో ప్రభావితమైన కుటుంబాలకు న్యాయం చేయడం, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తున్న యువత సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని, ఖమ్మంలో నిరుద్యోగులపై లాఠీచార్జ్ జరిగిందనే వార్తలు తనను కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి, కుంభకోణాల ఆరోపణలపై పారదర్శక విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ ప్రజలకు మరింత సమర్థంగా సేవ చేయాలన్న సంకల్పంతోనే ఈ రాజకీయ నిర్ణయం తీసుకున్నానని, తనను నమ్మి నడిచిన కార్యకర్తల గౌరవాన్ని కాపాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని భర్గవ్ దేశ్‌పాండే స్పష్టం చేశారు.

# నీటి, విద్యుత్ సంక్షోభంపై ముందస్తు చర్యలు..

## - వృథా చేస్తే భారీ జరిమానాలు, సీజ్ చర్యలు:

## - అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ పట్టణంలో ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తలెత్తే తీవ్ర నీటి ఎద్దడి, విద్యుత్ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జెడ్పీ సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంజనీర్లు, వాటర్ సర్వీసింగ్ సెంటర్లు, హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, విద్యాసంస్థలు, రెస్టారెంట్లు, షాపింగ్ మాల్స్ మరియు ఇతర వాణిజ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో సాధారణంగా ఉండాల్సిన 90 టీఎంసీల నీటి నిల్వకు బదులుగా ప్రస్తుతం కేవలం 36 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు. ఈ నీటి నిల్వలు ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్ ప్రాంతాలకు ఫిబ్రవరి, మార్చి వరకు మాత్రమే సరిపోవచ్చని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో విద్యుత్ కొరతను అధిగమించేందుకు పెద్దఎత్తున విద్యుత్ వినియోగించే సంస్థలు తప్పనిసరిగా సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

వాణిజ్య సంస్థలు, ప్రజలు నీటిని, విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, ప్రతి ఇంటి యజమాని ఇంకుడు గుంతలు నిర్మించుకుని వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని స్పష్టం చేశారు. వనరులను వృథా చేసే సంస్థలపై అవసరాన్ని బట్టి భారీ జరిమానాలు విధించడంతో పాటు, నిబంధనల ప్రకారం యూనిట్లను సీజ్ చేసే చర్యలు కూడా తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నీరు, విద్యుత్ పొదుపును ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆలయ అభివృద్ధి పనులను పరివేక్షించిన దేవాదాయ శాఖ కమిషనర్..!

**గోదావరి పుష్కరిలోపే పనులు పూర్తి కావాలి..!**

**అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశం..!**

**అష్ట తీర్థాలు, పుష్కర ఘాట్ పనులు పుష్కరిలోపే పూర్తి కావాలి..**

**నవంబర్ 4న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు రానున్నారు ..!**



మహాదేవపూర్ అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండల్ కాళేశ్వరం లో రానున్న గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను పర్యవేక్షించడం కోసం శనివారం రోజున గోదారి పుష్కల స్పెషల్ ఆఫీసర్ దేవాదాయ శాఖ కమిషనర్ ఎం హనుమంతురావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి కాళేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించడం జరిగింది 198 కోట్ల ఆలయ అభివృద్ధి పనులను అలాగే 60 కోట్లతో నిర్మించే అష్ట తీర్థాలను గోదావరి పుష్కరాలు లోపే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దు అని స్పష్టం చేశారు అవసరమైనంత మంది కార్మికులను నియమించి షిఫ్టుల వారిగా పనులు నిర్వహించాలని కాంట్రాక్టర్కు సూచించారు, సంప్రదాయాలకు వాస్తుకు నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని నిర్మాణ పనుల్లో ఎలాంటి మార్పులు వ్యత్యాసాలు చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించి కాంక్రీట్ పనుల్లో వైబ్రేటర్లను వినియోగించి గోనె సంచులు వరిగడ్డితో తగిన విధంగా వాటర్ క్యూరింగ్ చేయాలని సూచించారు వచ్చే నెల 4వ తేదీన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాళేశ్వరం పర్యటనకు రానున్నారని ఈ నేపథ్యంలోనే పనులు వేగవంతంగా చేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరబ్ శర్మ ఆర్ ఙ బి సీ.ఈ రాజేశ్వర్ రెడ్డి , దేవాదాయ శాఖ ఎస్.ఈ. దుర్గా ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్, ఆలయ ధర్మకర్తలు గందెసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, కుంభం పద్మ, మంచినీళ్ల దుర్గయ్య, దొడ్ల అశోక్ మరియు నీటి పారుదల, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు వివిధ శాఖల అధికారులు గ్రామస్థులు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ - ప్రజలకు పోలీస్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలి - పెండింగ్ కేసుల పరిష్కారం, దర్యాప్తు నివేదికలపై ప్రత్యేక దృష్టి సారించాలి

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 24(విజన్ ఆంధ్ర ) : మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ శనివారం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంఖ్య, సిబ్బంది అందుబాటు, విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్ సేవలు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలపై తక్షణమే స్పందిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, సాంకేతిక వ్యవస్థల పరిశీలన స్టేషన్‌లోని ఈ-కాప్స్ (వ-జుణూ) విభాగం, రైటర్స్ రూమ్‌ను ఎస్పీ పరిశీలించారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (జజుచీ) పనితీరు, కేసులకు సంబంధించిన సమాచార నమోదు, రికార్డుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఈ-సాక్ష్య (వ-ఘుఏంవ్యు) వివరాల నవీకరణ, పెండింగ్ కేసులు, ఈ-సమ్మన్లు (వ-ాబఎఏశీఅం), ఎఫ్ఐఆర్‌లు, దర్యాప్తు నివేదికల తయారీ, సంబంధిత రికార్డుల నవీకరణ తదితర అంశాలపై ఈ-కాప్స్ రైటర్‌తో పాటు రూరల్ ఎస్ఐ పిల్లల రాజుతో ఎస్పీ చర్చించారు. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నవీకరించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, దర్యాప్తు ప్రక్రియలో నాణ్యతతో పాటు పారదర్శకత పాటించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు, సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిస్తూ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచించారు.

# పాలకులు మారినా షాపింగ్ కాంప్లెక్స్‌కు మోక్షమెప్పుడో!

## - పూర్తికాని నిర్మాణ పనులు అందుబాటులోకి రాని దుకాణాలు పంచాయతీ ఆదాయానికి గండి స్థానికులకు ఉపాధి అవకాశాలు దూరం

దౌల్తాబాద్,అక్టోబర్ 24(విజన్ ఆంధ్ర): ప్రభుత్వాలు మారుతున్నా పాలకులు మారుతున్నా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల్లో మాత్రం పురోగతి కనిపించడం లేదని బీజేపీ నాయకుడు ఆది మహేష్ విమర్శించారు. ప్రజాధనంతో చేపట్టిన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాల్సిన బాధ్యత అధికారులకు, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు కనిపించడం లేదని ఆరోపించారు. పూర్తయిన



షట్టర్లను సైతం అద్దెకు కేటాయించకపోవడంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతోందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో వ్యాపార కార్యకలాపాలు పెరగడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్ పనులు పూర్తికాకపోవడం చర్చనీయాంశంగా మారిందని ఆది మహేష్ అన్నారు. నిర్మాణాన్ని పూర్తిచేసి దుకాణాలను వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉండగా పనులు పెండింగ్‌లో ఉండటంతో ఆశించిన ప్రయోజనం నెరవేరడం లేదని విమర్శించారు. కొన్ని షట్టర్లు పూర్తయినప్పటికీ వాటిని పంచాయతీ స్వాధీనం చేసుకుని అద్దెకు కేటాయించకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తే గ్రామ పంచాయతీకి క్రమం తప్పకుండా అద్దె రూపంలో ఆదాయం సమకూరే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు దుకాణాల కోసం ఎదురుచూస్తున్న స్థానిక వ్యాపారులకు కూడా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన నిర్మాణాలు అసంపూర్తిగా ఉండటం, పూర్తయిన దుకాణాలు ఖాళీగా ఉండటంతో ప్రజాధనం ఆశించిన ఫలితాలను అందిస్తోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పనులు ఏ దశలో ఉన్నాయి? మిగిలిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? పూర్తయిన షట్టర్లను పంచాయతీ ఎప్పుడు స్వాధీనం చేసుకుంటుంది? దుకాణాల అద్దె కేటాయింపునకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని ఆది మహేష్ డిమాండ్ చేశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా దుకాణాలను అద్దెకు కేటాయించాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలను నిరుపయోగంగా ఉంచకుండా, పంచాయతీ ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులు స్పందించి షాపింగ్ కాంప్లెక్స్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.